

# יהוה

# యూవె యే యషువ

## (యెహోవా ఏ యేసు)

క్రైస్తవ - ముస్లిమ్ అబద్ధ బోధకులకు జవాబు

పరిశుద్ధాత్మ వలన తప్ప ఎవడును యషువ
యూవె అని చెప్పలేడనియు నేను మీకు తెలియజేయుచున్నాను.
1 కొరింథీ 12:3 (Hebraic Roots Version Bible)


ASSEMBLIES OF THE LIVING ELOHIM-India, International
AOTLE
D.No. 2-20/A,
Vuyyuri Vari Meraka (K.V. Podu)
Sakhinetipalli Mandal
East Godavari Dist
Pin: 533 252
Regd No. 262/29th July 2013

డా॥ ఐజక్ ఇ. కుసుమ
అసెంబ్లీస్ ఆఫ్ ది లివింగ్ యెలోహీమ్
మలికిపురం - 533 253, తూ॥గో॥జిల్లా

# మన ఎలోహీం మరియు సర్వాధికారి యషువ మెస్సీయ నిజమరణ పునరుత్థాన దినములు

## మూడు రాత్రుళ్ళు మూడు పగళ్ళు (72 గం॥లు)

యోనా 1:17, మత్తయి 12:40

రోజు ప్రారంభం : రాత్రి ముందు పగలు తరువాత ఆది 1:5, లేవీ 23:32, నెహెమ్యా 13:19, యోహాను 11:9 (పగలు 12 గం॥లు)

| నీసాను 14 | | నీసాను 15 | | నీసాను 16 | | నీసాను 17 | | నీసాను 18 | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు |
| పస్కా ఆచరించుట గెత్సెమనెలో ప్రార్థించుట ఆ రాత్రే పట్టబడుట | ప్రాణము పైలాతుట మరణించిన సమయం సమాధి చేయబడిన సమయం | మొదటి దినము | | రెండవ దినము | | మూడవ దినము | పునరుత్థానుడైన సమయం | ఖాళీ సమాధి | **ఉదయం** మత్తయి : 28:5-10 మార్కు 16:2-8 లూకా 24:1-12 యోహాను 20:1-18 **సాయంత్రం** మత్తయి : 28:16-20 లూకా 24:13-53 యోహాను 20:19-25 |
| బుధవారము | | గురువారము | | శుక్రవారము | | శనివారము | | ఆదివారము | |
| పస్కాను సిద్ధపరుచు దినం సంఖ్యా 28:16 లేవి 23:5, మార్కు 15:42 లూకా 23:54 యోహాను 19:14-42 **మరణదినము** | | పులియని రొట్టెల పండుగ విశ్రాంతిదినము లేవి 23:7, సంఖ్యా 28:18 మార్కు 15:42, లూకా 23:54 | | సుగంధ ద్రవ్యాలు కొనిన రోజు, మార్కు 16:1 లూకా 23:55 | | వారపు విశ్రాంతిదినము మత్తయి 28:1 సబ్బాతుని ఆచరించిన దినము లూక 23:56 ప్రభువు దినము మార్కు 2:28, ప్రకట 1:10 **పునరుత్థానదినము** | | సూర్యారాధన దినము ఖాళీ సమాధిని దర్శించినదినము మార్కు 16:9-20 వచనములు ప్రాచీన ప్రతులలో లేవు | |


*Designed by :* Cell: 98493 85038
**Bro. Isaac E. Kusuma**
*MALIKIPURAM - 533 253, E.G.Dist., A.P., India*

# ముందు మాట

ప్రియ పాఠకులకు షలోమ్. 7 సం॥ల క్రిందట ఒక ముస్లిమ్ సహోదరుడు మలికిపురం లోని మా సమాజమునకు వచ్చాడు. ఆయనతో ఇద్దరు మరో ముస్లిమ్ సహోదరులు కూడా ఉన్నారు. ఏమిటి విషయం అని చూడగా, ఆయన ఒకానొక సమయంలో పాస్టర్‌గా పనిచేసినట్లు తరువాత ఇస్లామ్ స్వీకరించి ముస్లిమ్‌గా మారి సేవ చేస్తున్నట్లు చెప్పారు. నాకు చాలా ఆశ్చర్యం అనిపించింది. చాలా విషయాలు మాట్లాడాము, ఆ పిదప ఆయన నాకు ఒక **ఖురాన్** బహూకరించి చదవమని చెప్పారు. మీరు నమ్మినదేదో అది మాకు చెప్పండి అంటూ భీమవరంలో ఒక చిన్న సమావేశం కూడా ఏర్పాటు చేసారు. అందులో చాలామంది ముస్లిమ్ సహోదరులు + సహోదరీలు కూడా వచ్చారు. నేను కూడా అక్కడ మాట్లాడటం జరిగింది. అలా ముస్లిమ్ సహోదరులతో నాకు పరిచయం ఏర్పడింది. అయితే అప్పుడే చెప్పాను. బ్రదర్ మనకు **"విశ్వాసం"** విషయంలో పొత్తు కుదరదు గాని నాకు మీరు చేసే పలావు అన్నా, మీరు వాడే సెంట్స్ అన్నా చాలా ఇష్టం గనుక అలాంటివి నాకు ఇవ్వండి గాని భక్తి విషయంలో నేను ఎవ్వరితోను రాజీపడను, అలాగని మీతో పేచి పడటం కూడా నాకు ఇష్టం లేదు అని అప్పుడే చెప్పేసాను. నాకు మొదటిసారిగా ఇలా పరిచయం అయ్యిన వ్యక్తి ఎవరో కాదు ఫజులూర్ రెహమాన్ గారు, భీమవరం. ఆయనగారి ప్రోత్సాహంతో, ఆయన నాపై చూపిన ప్రేమ- అనురాగాల మంచి మనస్సును బట్టి నేను ఖురాన్ చదవడం ప్రారంభించాను. తరువాత సహోదరులు జాన్‌రాజ్‌గారు నెల్లూరు పరిచయం అయ్యారు. వారి ద్వారా నేను గుంటూరు జిల్లా పొన్నూరులో క్రైస్తవ-ముస్లిమ్ డిబేట్ ఏర్పాటు చేసాను. ముస్లిమ్స్ మరియు వారి విశ్వాసం ఏమిటో నాకు అర్థంకాక 2 సం॥లు వారిని వారి లిటరేటర్‌ను స్టడీ చేస్తూ వచ్చాను. వారి మత గ్రంథమైన ఖురాన్‌ని 10 సార్లు చదివాను. అలాగే వారి డిబేట్స్‌లో పాల్గొన్నాను. యూట్యూబ్‌లో కూడా క్రైస్తవులకు- వారికి మధ్య జరిగిన, జరుగుతున్న డిబేట్స్ చాలా చూసాను. విన్నాను. నా అంతట నేనే స్వంతంగా ఖురాన్‌పై నోట్స్ తయారుచేసుకున్నాను. నాకు వచ్చిన అనుమానాలను ముస్లిమ్స్‌ని అడగడం ప్రారంభించాను. ఫేస్‌బుక్‌లో అయితే చాలామంది ముస్లిమ్ సహొదరులతో చాలా తీవ్రంగా వాదించడం కూడా జరిగింది. డిబేట్స్ నేను ఏర్పాటు చేసి చూసాను. చాలా డబ్బు ఖర్చు అయ్యింది గాని ఫలితం కనిపించలేదు. డిబేట్స్‌లో ఎవరికి వారే చెప్పుకుపోతారు గాని ఒక అవగాహన కనిపించడం లేదు. పైగా అక్కడ సమయం అయిపోతుందని తప్పించుకుపోతారు.

వీడియోలు తీస్తారు, వాటిని కూడా సరిగ్గా యు–ట్యూబ్‌లో పెట్టరు. ప్రజలకు ఎవరికి వారే నెగ్గినట్లు ప్రకటించుకుంటారు. డిబేట్‌కి ముందు ప్రేమ, సహోదరులము అంటారు గాని డిబేట్ అవ్వగానే చాలా నీచాతినీచంగా తిట్టుకుంటూ, దూషించుకుంటున్నారు. ఇలాంటివన్నీ చూసిన తరువాత నేనొక నిర్ణయానికి వచ్చాను. వాళ్ళ సమస్యకి పరిష్కారం ఏమిటో చెప్పాలని. వాళ్ళు బైబిల్లో ఎక్కడ తప్పుగా అర్థం చేసుకుంటున్నారో చూపించాలని, అసలు వాళ్ళు అలా అర్థం చేసుకోవడాన్కి గల వాళ్ళ మత గ్రంథమైన ఖురాన్ ఏమి చెప్తుందో అది కూడా చూసాను. అందుకే వాళ్ళకొరకే ఈ చిన్న పుస్తకం వ్రాయడం జరిగింది. ముస్లిమ్ సహోదరులు క్రైస్తవ్యంపై వ్రాసిన తప్పుడు పుస్తకాలన్నీ చాలావరకు సేకరించాను. అందులో కాకినాడ నుండి, ఎమ్.డి.ఎన్. ప్రకాష్ అనునతడు, ఎమ్.ఎ. అభిలాష్ అనే ఇంకొకతను వ్రాసిన వ్రాతలు బైబిలుకి వ్యతిరేకం. వీళ్ళిద్దరి గురి బైబిలును ఎంతో ప్రేమిస్తున్నట్లు నటిస్తూ క్రైస్తవులను అంటే వాక్యం సరిగ్గా తెలియని అమాయక క్రైస్తవులను దారి తప్పించి ముస్లిమ్స్‌గా మార్చడమే వారితో పాటు క్రైస్తవులను నరకవాసులుగా చెయ్యడమే వీరి పని.

- యషువ దేవుడు కాదని,
- యషువ మెస్సీయ సిలువకెక్కలేదని చనిపోలేదని,
- యషువ కేవలం ప్రవక్త తప్ప మరేమీ కాదని,
- పాపపరిహారానికి రక్తం అవసరం లేదని,
- యషువ మహమ్మద్ గూర్చి చెప్పాడని,
- బైబిల్లో మహమ్మద్ గూర్చి వ్రాయబడివుందని,
- యషువకి దేవుడు అల్లా అని,
- యూదుల రాజ్యం తీసేసి ముస్లిమ్స్‌కి ఇచ్చాడని,
- దేవుడు పుట్టడు, చావడు అని,
- బైబిలు దైవగ్రంథం కాదని,
- దేవుడు మనుష్యులతో నివాసం చేయడని,
- దేవుడ్ని ఎవరూ చూడలేదని,
- దేవుడంటూ అల్లాయే గాని యావె కాదని,
- బైబిలు ఎన్నో మార్పులు – చేర్పులకు గురయ్యిందని,
- సత్యస్వరూపియైన ఆత్మ మహమ్మద్ అని,

ఇలా చాలా సాతాను మాటలు ముస్లిమ్ సహోదరులు మాట్లాడుతూవుంటారు. వీటితోనే తరచుగా వీరు క్రైస్తవులతో వాదాలకు దిగుతూ వుంటారు. వాటన్నిటి పరిష్కారమే ఈ చిన్న పుస్తకం. ఇందులో 60కి పైగా వారి ప్రశ్నలకు సమాధానములు ఇవ్వడం జరిగింది. ఇంకా ఏమైనా ప్రశ్నలు వుంటే నాకు తెలియపర్చండి. రానున్న పుస్తకాలలో మరింత విపులంగా వ్రాస్తాను. క్రైస్తవ సహోదరులారా! మీరు అన్య సిద్ధాంతాలైన త్రిత్వము (ముగ్గురు దేవుళ్ళు) ద్విత్వము (ఇద్దరు దేవుళ్ళు) లను విడనాడండి. నేడైనా ***"దేవుడు ఒక్కడే"*** అని తెలుసుకోండి. ముస్లిమ్ సోదరులారా! దేవుడొక్కడే ఆయన యావె, అల్లా కాదని గ్రహించండి. దేవుడు శరీరం ధరించి భూమిమీదికి వచ్చాడన్న సత్యాన్ని మీరు నమ్మాలి. యషువ మెస్సీయయే నిజమైన దేవుడు. ఆయనే నిత్య జీవమిచ్చువాడు. మిగతా వాళ్ళంతా సాతాను ముసుగులో ఉన్న మోసకరమైన దేవుళ్ళు.

ముస్లిమ్ అబద్ధ బోధకులలో ఆరితేరినవారు ప్రపంచపరంగా అహమ్మద్ దీదాత్, జాకీర్ నాయిక్ తర్వాత షఫీ, ఇమ్రాన్ మొదలగువారు. ఇక చిల్లర అబద్ధ బోధకులకు లెక్కలేదు. వీళ్ళందరి కేసెట్స్, డిబేట్స్ నేను చూసాను. వీళ్ళంతా బైబిలుని వక్రీకరించడంలో ఆరితేరిన అగ్రగణ్యులు. గనుక వీరికి సమాధానం చెప్పవలసిన బాధ్యత మెస్సీయా అనుచరునిగా నాకు వుంది గనుక నా సమాధానములను ఇందు పొందుపరిచాను. పాఠకులు చదివి జ్ఞానవంతులు కావలెనని కోరుచున్నాను.

**$/₹** : వెల అమూల్యం

సదా ఆయన సేవలో...

మలికిపురం
16-10-2016

**బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ**
98493 85038

**All Rights Reserved. Copying without the writer permission is strictly prohibited**

# యావె యే యషువ

## (యెహోవా యే యేసు)

v ఆదియందు **దేవుడు** భూమ్యాకాశములను సృజించెను ఆది 1:1
(దేవుడు అని వ్రాయబడిన అక్కడ హెబ్రీ భాషలో **"యెలోహీమ్"** అని వుంది)

v **దేవుడైన యెహోవా** చేసిన సమస్త భూజంతువులతో సర్పము యుక్తిగలదై యుండెను
(దేవుడైన యెహోవా హెబ్రీలో **"యెలోహీమ్ యావె"** అని ఉంది) ఆది 3:1

v దేవుడు అంటే **"యావె"** అనే విషయం వీటిని బట్టి మనకు అర్థం అవుతుంది. ఈ యెలోహీమైన యావె ఆది మానవులైన ఆదాము- హవ్వలను సృజించెను ఆది 1.27, 2:21-24
దేవుడు అంటే **"ఒక్కడేనని"** 10 ఆజ్ఞలలోని మొదటి ఆజ్ఞ మనకు ఋజువు చేయుచున్నది

v నీ యెలోహీమైన యావెను నేనే; నేనే దాసుల గృహమైన ఐగుప్తు దేశములోనుండి నిన్ను వెలుపలికి రప్పించితిని; నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు
నిర్గమ 20:2,3 ద్వితీ 5:6,7

v ఆదియందు వాక్యము ఉండెను. యోహాను 1:1

### దేవుడు ఒక్కడే : (యావె ఒక్కడే)

v ఆయన **ఒక్కడే** ఆకాశమండలమును విశాలపరచువాడు యోబు 9:8

v **నీవు** కలుగజేసిన చంద్రనక్షత్రములను నేను చూడగా కీర్తనలు 8:3

v **ఆయన** భూమ్యాకాశములను సృజించినవాడు కీర్తనలు 121:1

v **నీవే,** అద్వితీయుడవైన యావె, నీవే ఆకాశమును మహాకాశములను వాటి సైన్యమును, భూమిని దానిలో ఉండునది అంతటిని, సముద్రములను వాటిలో ఉండునది అంతటిని సృజించి వాటినన్నింటిని కాపాడువాడవు నెహెమ్యా 9:6

v **యావె** కెరూబుల మధ్యను నివసించుచున్న ఇశ్రాయేలీయుల ఎలోహ, భూమ్యాకాశములను కలుగచేసిన అద్వితీయ ఎలోహ, నీవు లోకమందున్న సకల రాజ్యములను యెలోహీమ్‌వై యున్నావు యెషయా 37:16 (2 రాజులు 19:15 కూడా చదవండి)

v యావెనగు **నేనే** సమస్తమును జరిగించువాడను **నేనొకడనే** ఆకాశమును విశాలపరచినవాడను **నేనే** భూమిని పరచినవాడను యెషయా 44:24.

v భూమిని కలుగజేసిన వాడను **నేనే** దానిమీద నున్న నరులను **నేనే** సృజించితిని **నా చేతులు** ఆకాశములను విశాలపరచెను. వాటి సర్వ సమూహమునకు **నేను** ఆజ్ఞ ఇచ్చితిని
యెషయా 45:12

v అయితే యావె యెలోహీమ్ అనియు **ఆయన తప్ప** మరియొకడు లేడని నీవు తెలుసుకొనునట్లు అది నీకు చూపబడెను ద్వితీ 4:35

- కాబట్టి పైనున్న ఆకాశమందును క్రిందనున్న భూమియందును ***యావెయే యెలోహీమనియు,*** మరియొక యెలోహీమ్ లేదనియు నేడు నీవు ఎరిగి జ్ఞాపకమునకు తెచ్చుకొనుము ద్వితీ 4:39
- ఇశ్రాయేలు వినుము. మన యెలోహీమైన యావె అద్వితీయడగు యావె ద్వితీ 6:4
- ఇదిగో నేను నేనే యెలోహీమ్‌ను నేను తప్ప వేరొక యెలోహీమ్ లేదు ద్వితీ 32:39
- కాబట్టి యెలోహీమ్ యావె, నీవు అత్యంతమైన ఘనతగలవాడవు, నీవంటి యెలోహీమ్ ఒకడును లేడు; మేము వినిన దానినంతటిని బట్టి చూడగా **నీవు తప్ప** యెలోహీమ్ ఎవడును లేడు 2సమూ 7:22
- అప్పుడు లోకమందున్న జనులందరును యావెయే యెలోహీమ్ అనియు, ఆయన తప్ప మరి ఏ యెలోహీమ్‌ను లేడనియు తెలుసుకొందురు 1రాజులు 8:60
- యావెయే యెలోహీమ్, యావెయే యెలోహీమ్ అని కేకలు వేసిరి. 1 రాజులు 18:39
- ఇశ్రాయేలులో నున్న యెలోహీమ్ **తప్ప** లోకమంతటియందును మరియొక యెలోహీమ్ లేడని నేను ఎరుగుదును 2 రాజులు 5:15
- యావె, మేము మా చెవులతో వినినదంతయు నిజము, **నీవంటి**వాడెవడునులేడు, **నీవు** తప్ప మరి ఏ యెలోహీమ్‌ను లేడు 1 దిన 17:20
- యావె **తప్ప** యెలోహీమ్ ఏడి? కీర్తనలు 18:31
- నీవు సృజించిన అన్యజనులందరును వచ్చి నీ సన్నిధిని నమస్కారము చేయుదుము కీర్తనలు 86:10
- మీరు ఐగుప్తుదేశములోనుండి వచ్చినది మొదలుకొని యావెనగు నేనే మీ యెలోహీమ్‌ను; **నన్ను తప్ప** నీవు ఏ యెలోహీమ్ ఎరుగవు, **నేను తప్ప** రక్షకుడు లేడు. హోషేయ 13:4
- ఇశ్రాయేలీయులమధ్య నున్నవాడను నేనేయనియు, నేనే మీ యెలోహీమైన యావెననియు, **నేను తప్ప** వేరు యెలోహీమ్ ఒకడును లేడనియు మీరు తెలుసుకొందురు; యోవేలు 2:27
- యావె సర్వలోకమునకు రాజైయుండును, ఆదినమున ***యావె ఒక్కడే అనియు***, ఆయనకు పేరు ఒక్కటే అనియు తెలియబడును. జెకర్యా 14:9
- మనకందరికి తండ్రి ***ఒక్కడే*** కాడా? ***ఒక్క*** దేవుడే మనలను సృష్టింపలేదా? మలాకీ 2:10
- ఏలయనగా వేరొక దేవునికి నమస్కారము చేయవద్దు, ఆయన నామము రోషముగల యావె; ఆయన రోషముగల యెలోహీమ్. నిర్గమ 34:14
- యావె అనునామము ధరించిన నీవు మాత్రమే సర్వలోకములో మహోన్నతుడని వారెరుగుదురు గాక కీర్తనలు 83:18.

***ఒకే ఒక్క యెలోహీమైన యావెను గూర్చి ఇంకా కొంచెం విపులంగా చూద్దాం!***

- ఆయన ఒక్కడే.................................................. యోబు 9:8
- ఆయన ఒక్కడే...............................................యెషయా 44:24

- v ఆయన సృష్టికర్త.............................................యెషయా 45:11
- v భూమిని, నరులను సృజించినది యావె : ............. యెషయా 45:12,51:13
- v ఆకాశములకు భూమికి సృష్టికర్త యావె : ............ యెషయా 45:18, 48:13,
- v కలుగబోవువాటిని తెలియజేయవాడు యావె : ..................యెషయా 46:10
- v యావె అనునది ఆయన పేరు : ........................ యెషయా 47:4, 48:2
- v పూర్వకాల సమాచారం తెలియజేయువాడు యావె : ............ యెషయా 48:3
- v తెలియనిమరుగైన సంగతులు చెప్పేవాడు యావె : ...........యెషయా 48:5-8
- v మొదటివాడు కడపటివాడు యావె : ........................... యెషయా 48:12
- v ఆజ్ఞ ఇచ్చువాడు - ఉపదేశం చేయువాడు యావె : .... యెషయా 48:15,17 54:13
- v గర్భమున బిడ్డలను పుట్టించువాడు యావె :.................... యెషయా 49:5
- v మానవులను, మరువనివాడు యావె : ........................యెషయా 48:15
- v మానవులను రక్షించువాడు యావె : .............................యెషయా 49:26
- v సహాయము చేయువాడు యావె : ................................ యెషయా 50:7
- v అబ్రహామును పిలిచినవాడు యావె : .......................... యెషయా 51:2
- v జనులను ఓదార్చువాడు యావె :...................................యెషయా 51:12
- v సముద్ర కెరటములను రేపువాడు యావె : ....................యెషయా 51:15
- v ముందు - వెనుక ఉండువాడు యావె :...........................యెషయా 52:12
- v మానవులను సృజించినవాడు యావె :............................ యెషయా 54:5
- v సర్వలోకమునకు యావెయే దేవుడు :............................ యెషయా 54:5
- v ఆయన మందిరము సమస్తజనులకు ప్రార్థనమందిరము :....... యెషయా 56:7
- v వెలివేయబడిన వారిని సమకూర్చువాడు యావె :................ యెషయా 56:7
- v సమాధానకర్త యావె : ..............................................యెషయా 57:19
- v మనతోను, మనపిల్లలతోనూ మనపిల్లలతోను నిబంధనచేయువాడు యావె : ..యెషయా 59:21
- v పూర్వదినములను, మోషేను జ్ఞాపకం చేయువాడు యావె : ....యెషయా 63:11
- v ప్రసవ వేదన కలుగజేసి పిల్లలను కనిపించువాడు యావె :...... యెషయా 66:9
- v చూచే కన్నులు - వినే బుద్ధి ఇచ్చేవాడు యావె :....... యెషయా50:5 × ద్వితీ 29:4

***దేవుడు ఒక్కడే ఆయనే యావె అని మనకు అర్థం అయ్యింది***

- v ఆదికాండం 1:1, యోహాను 1:1 ప్రకారం దేవుడు ఒక్కడే అయితే.. ఆదికాండం 1:26లో **"మన స్వరూపమందు" "మనపోలిక"** అని వుంది గనుక ఇక్కడ ఎవరో ఉన్నారని, వారే తండ్రి - కుమార - పరిశుద్ధాత్మ అని కొందరు, కాదు తండ్రి - కుమారుడే అని మరి కొందరు కథలు అల్లుతున్నారు. వాస్తవానికి యావె నరుని తయారుచేసింది "తన స్వరూపమందు" : ఆది 1:27, 5:1 మాత్రమే. ఆయన ఒక్కడే చేసాడు.
- v ఆదికాండం 3:22 **"మనలో"** అనేమాట తీసుకుని ఇక్కడ కూడా త్రిత్వమని, ద్విత్వమని

బోధిస్తున్నారు. వాస్తవానికి **"మనము-మనలో"** అనేవి గౌరవార్థంగా ఉపయోగించేపదాలు. వాటికి విపరీత అర్థాలు తీయవలసిన పనిలేదు. అయినా యెలోహీమైన యావె ఎప్పుడు భూమి మీదికి వచ్చినా ఆయనతోపాటు ఆయన దూతలు కూడా ఆయనను వెంబడించుట మనం వాక్యంలో చూడగలం. ఆదికాండం 11:7ని గమనిస్తే **"మనము దిగి పోయి"** అని ఉంది. ఇక్కడ పూర్తిగా చదివితే యావె+ఆయన దూతలు దిగివచ్చినట్లు చూడగలం. ఇలాంటిదే మరొక సన్నివేశం ఆది 18:1 – నుండి చూడగలం. అక్కడ **"ముగ్గురు మనుష్యులు"** అని వుంది. ఒకరు యావె, ఇద్దరు యావె దూతలు. గనుక యావె అబ్రాముతో మాట్లాడుచుండగా మిగిలిన ఇద్దరు దూతలు లోతును విడిపించి తీసుకురావడానికి సాదొమ వెళతారు. ఆది 19:1

- యెషయా 6:8 వచనం తీసి ఇక్కడ **"మా నిమిత్తము"** అని వుంది కదా! అంటారు. అదే వచనంలో **"నేను ఎవరి పంపెదను?"** అన్నది అబద్ధబోధకులకు కనపడటం లేదా? యావె దేవుడు ఒక్కడే అయినా ఆయన చుట్టూ అనగా ఆయన కుడి పార్శ్వమున – ఆయన ఎడమ పార్శ్వమున దూతకోటి సమూహము ఉంది. ఒక్కసారి ఈ వచనాలు తీసి చదవండి. II దిన 18:18, 1 రాజులు 22:19, యెషయా 6:1-4. ఆయనకు ముందు దూతలుంటారు. తరువాత ఆయన వుంటాడు. అది బైబిల్లో చాలా జాగ్రత్తగా పరిశీలిస్తేనే గాని కనబడదు. ఆదికాండం 1:1 హెబ్రీలో "యెలోహీమ్" అని వుంది. యెలోహీమ్ అంటే ఒక్కడే, దేవుడు అని: అయితే ఈ పదం దగ్గరనుండి సాతాను బోధకులు వాక్యాన్ని వక్రీకరిస్తూనే వస్తున్నారు. "యెలోహీమ్" అంటే ఏకవచనం కాదు బహువచనం అంటూ సాతాను బోధ మొదలయ్యింది. ఇక ముస్లిమ్స్ అయితే, తర్జుమా చేయబడిన అరబిక్ బైబిలు తీసి "అల్లా" అనివుంది అంటారు. బైబిలు హెబ్రీలో వ్రాయబడిందే గాని అరబిక్ కాదనే సంగతి ముస్లిమ్ అబద్ధబోధకులకు తెలియదా? వారెందుకు "అల్లా" అనే పదాన్ని హెబ్రీబైబిల్లో చూపించలేకపోతున్నారు? గనుక ఇక్కడ నుండే సాతాను బోధను నిజవిశ్వాసులు పసిగట్టవలసివుంది.
  "యెలోహీమ్" అనే పదము బహువచనమైతే "నీ యెలోహీమైన యావె" అంటే ఎంతమంది? ఆదికాండం నుండి మలాఖీ గ్రంథం వరకూ "నీ యెలోహీమైన యావె సెలవిచ్చునదేమనగా" అని వ్రాయబడి ఉంటుంది. అంటే ఎంతమంది అని దాని అర్థం?
- ఇశ్రాయేలు వినుము. మన యెలోహీమైన యావె **అద్వితీయుడగు యావె** ద్వితీ 6:4
- 10 ఆజ్ఞలలో మొదటి ఆజ్ఞ ప్రకారం దేవుడు ఒక్కడే గాని ముగ్గురు లేక ఇద్దరు కాదు. సాతాను మొదటినుండీ అబద్ధికుడే, పరమతండ్రియైన యావె మాటకు వ్యతిరేకంగా మాట్లాడి మనుష్యులను మోసం చెయ్యడమే వాడి పని.
- ఆది 2:16,17లో "నిశ్చయముగా చచ్చెదవని" నరునికి ఆజ్ఞాపించాడు. కాని సాతాను యావెవలె కఠినంగా మాట్లాడలేదు గాని : ఆది 3:4 "మీరు చావనే చావరు" అని అన్నాడు. పైగా ఎన్నో కలలు కనే ఊహల్లోకి తీసుకెళ్ళిమాట్లాడాడు. నేడు అబద్ధబోధకుల ద్వారా కూడా అలానే మోసం చేస్తూ వస్తున్నాడు. సాతాను మానవునికన్నా ముందున్న వాడు

యెహెజ్కేలు 28:1-59, యెషయా 14:12-17. సాతానుకి తెలుసు దేవుడు ఒక్కడే అని: యాకోబు 2:19, సాతానుకన్నా హీనమైన జ్ఞానం కలిగి దేవుడు అంటే ముగ్గురు లేక ఇద్దరు అనడం ఎంత నీచస్థితి? దేవుడు అంటే త్రిత్వం లేక దిత్వం అని బోధించడం సాతాను జ్ఞానం కన్నా హీనమైనది, నీచమైనది.

v కేవలం పాతనిబంధనను నమ్మే యూదులు-ఇశ్రాయేలీయులు యావె ఒక్కడే అనియూ, ఆయనే సృష్టికర్త అనియూ, అన్నియూ ఆయనే చేసాడని నమ్ముతారు. అంతేగాని ఆయన వేరొకని ఆయనను ముందుగా పుట్టించుకుని లేక తయారుచేసుకొని తనవద్ద ఉంచుకొని ఆయన ద్వారా ఇవన్నీ చేసాడని నమ్మరు. అసలు పరమతండ్రియైన యావెకు - తన ప్రజలకు మధ్యవర్తులు లేనే లేరు. (యోబు 9:33). మోషే కాలంలో మాత్రమే ఇశ్రాయేలు ప్రజలు యావెకు జడిసి, భయపడి మోషేను మధ్యవర్తిగా పెట్టుకుని వచ్చారు, (నిర్గమ 20:18-20) (ద్వితి 5:23-28). ప్రవక్తలందరూ యావె ఈలాగు సెలవిచ్చుచున్నాడు అని ప్రవచనాలు పలుకుతూ, వర్తమానములు ప్రజలకు అందించారే గాని వేరొక నామములో లేక వేరొక వ్యక్తి వీళ్ళతో మాట్లాడినట్లు ఎక్కడా కనిపించదు. ఆది మానవుడైన ఆదాము దగ్గరనుండి పరమతండ్రియైన యావె మాట్లాడుతూనే వస్తున్నాడు.

ఆది **1**:3,6,9,11,14-15,20,24,26,28,29,30 **2**:16, **3**:3,9,11,13, 14,15,16,17,19 **4**:6,7,9,11-15 **6**:3,6,7,13 **7**:1 ఈ వచనాలన్నీ జాగ్రత్తగా పరిశీలించి చదివితే యెలోహీమైన యావె పలికి సృష్టిని చేసినట్టు, ఆదాముతోను, కయీనుతోను, సర్పముతోను, స్త్రీతోను, నోవాహుతోను మాట్లాడినట్లు చూడగలము. పాత నిబంధనను నమ్మేయూదులు + ఇశ్రాయేలీయులు ఇవన్నీ "యావె" చేసాడని నమ్ముతారు గాని వేరొకరిని నమ్మరు. ఇది నగ్నసత్యం.

**పాత నిబంధనలోని యావె యే యషువ అని ఋజువు చేయడాన్కి బైబిల్లో చాలా వాక్యాలు ఉన్నాయి. వాటిలో చాలా ముఖ్యమైనవి కొన్ని మాత్రమే నేను వ్రాయదలిచాను. జాగ్రత్తగా పరిశీలించండి.**

v యిర్మీయా 31:31 ప్రకారం పరమతండ్రియైన యావె ఇశ్రాయేలు ఇంటివారితోను - యూదా ఇంటివారితోను క్రొత్త నిబంధన చేస్తాను అని చెప్పాడు. అది ఆయన మాత్రమే చెయ్యాలి గనుక ఆయన భూమి మీదికి వచ్చిన తరువాత వ్రాయబడిన గ్రంథమే క్రొత్త నిబంధన :

v "మన ప్రభువును రక్షకుడునైన యషువ మెస్సీయను గూర్చిన క్రొత్త నిబంధన గ్రంథము" అని ఉంటుంది.

ప్రభువు ఎవరు = యావె యెషయా 6:1

రక్షకుడు ఎవరు = యావె యెషయా 49:26

క్రొత్త నిబంధన చేసేది ఎవరు = యావె యిర్మీయా 31:31

- ఇమ్మానుయేల్ అను మాటకు దేవుడు మనకు తోడని అర్థం.

  యెషయా 7:16 - మత్తయి 1:23

  (ఒక ప్రవక్త, ఒక సేవకుడు, ఒక అభిషిక్తుడు, ఒక దాసుడు, ఒక పంపబడినవాడు, ఒక నరుడు, ఒక మనిషి, ఒక మధ్యవర్తి తోడని కాదు.) దేవుడు మనకు తోడని అర్థం. ఎందుకంటే రావలసివాడు, వచ్చేవాడు దేవుడు గనుక!
- యషువ అంటే యావె రక్షకుడు అని అర్థం. ***య*** అంటే యావె కీర్తనలు 68:4 NKJV బైబిల్. ***య*** అనేది యావె యొక్క సంక్షిప్త నామము.
- పుట్టిందే యావె (లూకా 2:11) ప్రభువైన క్రీస్తు అని తెలుగులో వుంది గాని హెబ్రీ బైబిల్లో ***"యావె మెస్సీయ"*** అని వుంది. ప్రభువు అంటే యావె : యెషయా 6:1, 40:3.
- యోహాను మార్గం సరాళం చేసింది కూడా యావెకే (యెషయా 40:3, మత్తయి 3:3, మార్కు 1:3, లూకా 3:6తో పోల్చి చూడండి)
- యషువ దేవుడు... లూకా 8:39, యోహాను 11:22
- జననరీత్యా అబ్రహాముకి కుమారుడు గాని మత్తయి 1:1, అబ్రహాము కంటె ముందున్న వాడు యోహాను 8:56-59
- వంశావళిరీత్యా ఈయన దావీదు కుమారుడిగా పిలవబడ్డాడే గాని మత్తయి 1:1 ఈయన దావీదుకి ప్రభువు అంటే యావె మత్తయి 27:41-46
- యూదులకు రాజు యావె మాత్రమే యెషయా 43:15 ఆయనే ఈ యషువ మత్తయి 2:2
- ఇశ్రాయేలును పరిపాలించు అధిపతి యావె మాత్రమే మీకా 5:2, ఆయనే ఈ యషువ మత్తయి 2:5
- ఇశ్రాయేలు చేత పూజింపబడేది / ఆరాధింపబడేది యావె మాత్రమే యెహెజ్కెల్ 46:1,3,6. ఆయనే ఇక్కడ పూజింపబడుచున్నాడు మత్తయి 2:11
- సముద్రంలో ఇశ్రాయేలీయులకు బాప్తీస్మం యిచ్చింది ఈయనే 1కొరింథీ 10:2, ఇప్పుడు ఇక్కడ అగ్ని ద్వారా బాప్తీస్మం ఇచ్చుచున్నది ఈయనే మత్తయి 3:11
- సాతాను ద్వారా శరీరం ద్వారా శోధించబడుచున్నది. యావె మాత్రమే మత్తయి 4:7
- ధర్మశాస్త్రము ఇచ్చింది యావె, గనుక ఆయనే ఇక్కడ మార్పులు చేస్తున్నాడు.
  - నరహత్య గూర్చి ...................................... మత్తయి 5:21,26
  - వ్యభిచారం గూర్చి .................................. మత్తయి 5:27-32
  - ప్రమాణం గూర్చి ..................................... మత్తయి 5:33-37
  - కంటికి కన్ను- పంటికి పన్ను గూర్చి ............. మత్తయి 5:38-48

j పొరుగు వారిని ప్రేమించి......................... మత్తయి 5:43-48
శత్రువును ద్వేషించుట గూర్చి

(అనేకమంది ప్రవక్తలు వచ్చారు కాని ఎవరూ ధర్మశాస్త్రం జోలికి వెళ్ళి మార్పులు- చేర్పులు చేయలేదు.) ఈయన దేవుడు గనుకనే చేసాడు.

- v నేనే యావెను అని యషువ మెస్సీయ బాప్తీస్మమిచ్చు యోహాను శిష్యులకు తెలియజేసాడు. మత్తయి 11:2-6, (యెషయా 35:1-6)
- v తండ్రి – కుమారుడు అనేది ఒకే మర్మం అని యషువ బోధించుట. మత్తయి 11:25-30, లూకా 10:21-24
- v ప్రవచనాల నెరవేర్పుల కోసం సేవకుడుగా/ ప్రియుడుగా / దాసుడిగా కనిపిస్తున్న దేవుడు యషువ మత్తయి 12:17
- v యెషయా 9:6 ప్రకారం యషువ 100% దేవుడు

| | | |
|---|---|---|
| 1. | శిశువు | : మత్తయి 2:8,9,11,13,14,20 |
| 2. | కుమారుడు | : మత్తయి 1:21, 2:15, 3:17, 17:5 |
| 3. | రాజ్యభారము కలిగినవాడు | : మత్తయి 4:23 |
| 4. | ఆశ్చర్యకరుడు | : మత్తయి 7:28, 13:54 |
| 5. | ఆలోచనకర్త | : మత్తయి 11:28,29 |
| 6. | బలవంతుడైన దేవుడు | : మత్తయి 14:27 |
| 7. | నిత్యుడగు తండ్రి | : మత్తయి 22:45 |
| 8. | సమాధానకర్తయగు అధిపతి | : మత్తయి 5:8 |

యషువ మెస్సీయలో ఇన్ని పాత్రలు కనిపిస్తున్నాయి. యెషయా ప్రవక్త ఆయనను కేవలం ఒక శిశువుగానో లేక ఒక కుమారుడిగానో మాత్రమే చెప్పలేదు. బలవంతుడైన దేవుడని, నిత్యుడగు తండ్రి అని కూడా చెప్పడం జరిగింది.

- v యావె వచ్చి రక్షించును అని వుంది యెషయా 35:4, అదే మత్తయి 1:21 నెరవేర్పుగా వుంది.
- v మరణ శాసనము వ్రాసిన వాడే (ఆది 2:17, 3:3) మరణమవ్వాలి. అందుకే ఆయనే వచ్చి మరణించవలసి వచ్చింది (హెబ్రీ 9:16,17)
- v యావె యొక్క సర్వపరిపూర్ణత యషువ మెస్సీయలో ఉంది కొలస్సీ 2:9
- v మెస్సీయ యొక్క మర్మము (1కొరింథీ 2:7) అని సౌలు పరిశుద్ధాత్మ ద్వారా వ్రాస్తున్నాడు.
- v యషువ మెస్సీయను దేవుడని గ్రహించక మ్రానుకి వేసారని (1కొరింథీ 2:8) తెలియ

పరుస్తుంది.

- దేవుడు (యావె) తన స్వరక్తమిచ్చి సంపాదించి సంఘము అని వుంది అ॥కార్య 20:28
- యషువ దేవుడని రోమా 9:5 తెలియపరుస్తుంది.
- నేను దేవుడ్ని అని యూదులతో యషువ మెస్సీయ ఖండితంగా చెప్పాడు యోహాను 10:33
- దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన సంఘము అని అ॥కార్య 20:28 చెపుతుంది.
- యషువను యావె అని ఒప్పుకోవాలి రోమా 10:9
- తోమా నా దేవుడా! అని సంబోధించాడు యోహాను 20:28
- దైవత్వములోని సర్వపరిపూర్ణత యషువలో వుంది కొలస్సీ 2:9
- మనిషిగా కనిపిస్తున్న దేవుడని ఫిలిప్పీ 2:6,7 చెప్తుంది.
- జీవాధిపతి అంటే దేవుడు అ॥కార్య 3:15
- యషువ మెస్సీయ దేవుడు మరియు రక్షకుడు 2పేతురు 1:1
- యషువ మెస్సీయ దేవుడని హెబ్రీ 1:8 కూడా ఋజువు చేస్తుంది.
- మహాదేవుడు మన రక్షకుడు తీతు 2:13
- దేవుడు నీకెట్టి కార్యములు చేసెనో ... లూకా 8:39, యోహాను 11:22
- మహిమాస్వరూపియగు ప్రభువు 1కొరింథీ 2:8
- దేవుడు యోహాను 1:1, 14 (వాక్యమైన దేవుడు)
- నిజమైన దేవుడు, నిత్య జీవము 1యోహాను 5:20
- భూపతులకు అధిపతి ప్రకటన 1:5
- అల్పా- ఓమెగా.... ప్రకటన 1:8
- మొదటివాడును కడపటివాడును ప్రకటన 1:18, 2:8
- మృతుడై మరలా బ్రతికినవాడు ప్రకటన 2:8
- రెండంచుల గల ఖడ్గము గలవాడు ప్రకటన 2:12
- అంతరింద్రియములను - హృదయములను పరీక్షించువాడు ప్రకటన 2:23
- సత్యస్వరూపియగు పరిశుద్ధుడు ప్రకటన 3:7
- సృష్టికి ఆదియైనవాడు ప్రకటన 3:14
- పరలోక సింహాసనాసీనుడు ప్రకటన 4:2
- దావీదుకు చిగురైన యూదా గోత్రపు సింహము ప్రకటన 5:5
- వధింపబడినట్లుండిన గొఱ్ఱెపిల్ల ప్రకటన 5:6

- స్తుతికి పాత్రుడైన వధింపబడిన గొఱ్ఱెపిల్ల ప్రకటన 5:12
- సింహాసనాసీనుడు – గొఱ్ఱెపిల్ల ప్రకటన 5:13, 6:17, 7:10
- సింహాసన మధ్యమందుండు గొఱ్ఱెపిల్ల ప్రకటన 7:17
- పరిపాలించుచున్న రాజు ప్రకటన 11:15
- వర్తమాన భూతకాలములలో ఉండు ప్రభువు ప్రకటన 11:17
- సీయోను పర్వతం మీద నిలువబడిన గొఱ్ఱెపిల్ల ప్రకటన 14:1
- గొఱ్ఱెపిల్ల ప్రభువులకు ప్రభువు రాజులకు రాజు ప్రకటన 17:14, 19:17 (యషువ యే యావె ద్వితీ 10:17)
- దేవుని యొక్కయు గొఱ్ఱెపిల్లయొక్కయు సింహాసనము ప్రకటన 22:3
  - ఇంత గొప్ప ఆధిక్యత కలిగిన దేవుడు కేవలం ప్రవక్త, దాసుడు, బానిస, మనిషి, సేవకుడు, అని ఖురాన్ చెప్పడం సాతాను కాదా?
  - యషువ మెస్సీయ పుట్టినపుడు పరలోక సైన్య సమూహమంతా భూమి మీదికి వచ్చింది (లూకా 2:13–14) ప్రవక్తలకు ఇలా జరగలేదు. పరలోక సైనసమూహము ఒక్క దేవుని వద్దనే ఉంది 1 రాజులు 22:19, 2దిన 18:18, యెషయా 6:1–5 ప్రకటన
- పాపములు క్షమించడం అనునది దేవుని లక్షణం
- సృష్టిపై అధికారం అది దేవునికే సాధ్యం
- సముద్రమును గద్దించడం అది దేవునికే సాధ్యం
- దయ్యములను నోరు ముయ్యించడం దేవునికే సాధ్యం
- 40 రోజులు ఉపవాసం ఉండటం దేవునికే సాధ్యం
- సాతానుని జయించడం దేవునికే సాధ్యం
- లోకాన్ని జయించడం దేవునికే సాధ్యం
- గొఱ్ఱెపిల్లగాను – ప్రధానయాజకునిగా ఉండటం దేవునికే సాధ్యం
- అందరి పాపములు నేలమీద వ్రాయడం దేవునికే సాధ్యం
- ప్రాణం పెట్టి తిరిగి తీసుకోవడం దేవునికే సాధ్యం
- శత్రువులను ప్రేమించడం దేవునికే సాధ్యం
- దేవునితో సమానంగా పోల్చుకోవడం కూడా దేవునికే సాధ్యం
- నేనే ఆయనను అని అనడం దేవునికే సాధ్యం
- ధర్మశాస్త్రమును మార్చడం దేవునికే సాధ్యం

- దేవదూతలతో పరిచర్య చేయించుకోవడం దేవునికే సాధ్యం
- రూపాంతరము పొందడం దేవునికే సాధ్యం
- మరణించి తిరిగి లేవడం దేవునికే సాధ్యం
- పాతాళలోకానికి వెళ్ళడం దేవునికే సాధ్యం
- సముద్రముపై నడవడం దేవునికే సాధ్యం
- అందరూ చూస్తుండగా ఆరోహణమవ్వడం దేవునికే సాధ్యం
- అన్ని ప్రదేశాలలోను ఒకేసారిగా ఉండటం దేవునికే సాధ్యం
- ప్రవక్తలను, జ్ఞానులను పంపడం దేవునికే సాధ్యం
- పరిశుద్ధాత్మను, సత్యస్వరూపియగు ఆత్మను యివ్వడం దేవునికే సాధ్యం
- పరలోక రాజ్యములో నివాసములు సిద్ధపరచడం దేవునికే సాధ్యం
- చనిపోయిన వారిని బ్రతికించడం దేవునికే సాధ్యం
- లోకాన్ని రక్షించడం దేవునికే సాధ్యం
- $3^1/_2$ సంవత్సరాలలో ప్రపంచాన్ని కదిలించడం దేవునికే సాధ్యం
- నేటికీ ఆయన సజీవుడుగా ఉండడం ఆయనకే సాధ్యం

నేనే జీవాహారము ............................................ యోహాను 6:35,48
నేనే లోకమునకు వెలుగు ................................ యోహాను 8:12, 9:15
నేనే ద్వారము ............................................... యోహాను 10:9
నేనే మంచి గొఱ్ఱెలకాపరి ..................................... యోహాను 10:11
నేనే పునరుత్థానము, జీవము ................................ యోహాను 11:25
నేనే మార్గం, సత్యం, జీవం .................................... యోహాను 14:6
నేనే మంచి ద్రాక్షవల్లి .......................................... యోహాను 15:1
నేనే ఆయనను (మెస్సీయను) ................................. యోహాను 4:26
నేనే ఆయనను (నజరేయుడైన యషువ)........................ మత్తయి 26:48
నేనే ఆయనను (యావెను) ......................... యోహాను 5:38, 8:24,28
నేనే ఆయనను (దేవుని కుమారుడు) .............................. లూకా 22:70
నేనే ఆయనను (నజరేయుడైన కుమారుడు) ................... యోహాను 18:15
నేనే యషువను (యషువను) ........................................ అ॥కార్య 9:5
నేనే ఆయనను (యెషయా 41:10,13)......................... యోహాను 6:20

నేనే ఆయనను (యావెను) .......................................... యోహాను 19:6

నేనే వెలుగును మొదలగు మాటలతో **"నేనే"** అని చెప్పగలిగినవాడు దేవుడు కాక ఒక ప్రవక్త, సేవకుడు, దాసుడు, మనిషి, నరుడు చేయగలడా? చెప్పగలడా? యషువ మెస్సీయ అంటే అంత చులకగా వుందా ఈ క్రైస్తవ అబద్ధ బోధకులకు + ముస్లిం అబద్ధ బోధకులకు?

## యషువ మెస్సీయ గురించి ఖురాన్ ఏమి చెప్తుందో చూస్తారా?

ఒక పవిత్రమైన పిల్లవాడట .......................................... సురా 19:19, 3:46
జనులకోసం ఒక సూచనట.......................................... సురా 19:21
మరియ ఒడిలోవుండే పలికాడట .......................................... సురా 19:30
దేవుడు దాసుడట .......................................... సురా 19:30
దేవుడు గ్రంథం ఈయనకు ఇచ్చాడట .......................................... సురా 19:30
తనని ప్రవక్తగా నియమించాడట .......................................... సురా 19:30
శుభవంతునిగా చేసాడట.......................................... సురా 19:31
జీవించినంత కాలము నమాజు, జకాతులకి కట్టుబడి ఉండమన్నాడట ... సురా 19:31
(ఇప్పుడు జీవించే ఉన్నాడు గదా! మరి నమాజు, జకాతులు ఎక్కడ?)
నాకు- మీకు దేవుడే ప్రభువు అని బోధించాడట .......................................... సురా 19:36
దేవుడికి సంతానం ఉండదని చెప్పాడట .......................................... సురా 19:35
దేవుని ద్వారా స్పష్టమైన నిదర్శనాలు కలిగి వున్నాడట .......................... సురా 2:87
చనిపోకుండా లేపుకుంటానని దేవుడు చెప్పాడంట.......................... సురా 3:55
అవిశ్వాసుల బారినుండి రక్షిస్తానన్నాడట .......................................... సురా 3:55
తనను నమ్మినవారిని ప్రళయదినం వరకూ పైచేయిగా ఉంచుతానని అన్నాడట .... సురా 3:15
ఆదాములా సృజించబడ్డాడట .......................................... సురా 3:59
చంపబడలేదు, సిలువకు ఎక్కలేదట .......................................... సురా 4:157
వేరొక వ్యక్తి ఈయన స్థానములో చనిపోయాడట .......................................... సురా 4:157
ఆయనను ఎవ్వరూ చంపలేదట .......................................... సురా 4:157
కేవలం దైవ ప్రవక్త మాత్రమేనట.......................................... సురా 4:171
దైవవాక్కు ద్వారా పుట్టింపబడ్డాడట.......................................... సురా 4:171
దేవుని దగ్గర నుండి వచ్చిన ఒక ఆత్మమాత్రమేనట .......................... సురా 4:171
అయ్యిపో అంటే అయ్యిపోయాడట .......................................... సురా 4:171
దేవుడు అంటే అవిశ్వాసులేనట .......................................... సురా 5:72
నాకు-మీకు ప్రభువు దేవుడే అన్నాడట .......................................... సురా 5:72
కేవలం ప్రవక్త తప్ప మరేమీ కాదట.......................................... సురా 5:75
తన తల్లి సద్వర్తనరాలేనట .......................................... సురా 5:75

తల్లి–కొడుకులు అన్నమే తినేవారట ........................................ సురా 5:75
స్పష్టమైన సూచనలతో వచ్చాడట ........................................ సురా 2:253
పరిశుద్ధాత్మ సహాయాన్ని పొందాడట ........................................ సురా 2:253
స్పష్టమైన నిదర్శనాలు కలిగివున్నాడట ........................................ సురా 2:87
గాబ్రియేల్ దూత ద్వారా సహాయం పొందాడట ........................................ సురా 2:87
నన్ను – నా తల్లిని పూజించండి అని చెప్పలేదట ........................................ సురా 5:116
దేవుడ్నే ఆరాధించండి అని చెప్పాడంట ........................................ సురా 5:117
సువార్త ఇచ్చి దేవుడు పంపితే వచ్చాడట ........................................ సురా 5:16
సువార్త గ్రంథాలతో వచ్చాడట ........................................ సురా 57:27
దేవుడికి కొడుకు అనేవాడే లేడట ........................................ సురా 9:30
దేవుడికి కొడుకు అంటే చాలా శాపమట ........................................ సురా 19:34,35
మరియ కుమారుడట ........................................ సురా 33:7
కేవలం దేవుడికి దాసుడ్ని అన్నాడట ........................................ సురా 43:52
నేను చనిపోతాను అని కూడా చెప్పాడట ........................................ సురా 19:33
తల్లికి సేవచేసేవాడట ........................................ సురా 19:32
ఇశ్రాయేలు సంతతికే నిదర్శనమట ........................................ సురా 43:59
దేవునికి భయపడి నన్ను వెంబడించండి అన్నాడట ........................................ సురా 43:63
ప్రళయదినానికి సూచనట ........................................ సురా 43:61
తర్వాత ఒక ప్రవక్త వస్తాడని చెప్పాడట ........................................ సురా 61:6
ఇశ్రాయేలుకు ప్రవక్తగా వచ్చాడట ........................................ సురా 3:49, 61:6
దేవుని దగ్గర నేర్చుకుంటాడట ........................................ సురా 3:48
శిష్యులు (హవారీలు) కూడా ఉన్నారట ........................................ సురా 61:14
నాకూ–మీకూ ఒక్కడే దేవుడు అన్నాడట ........................................ సురా 4:64

ఇది ఖురాన్‌లో యషువ మెస్సీయను గూర్చి చెప్పబడిన వివరములు. కాని బైబిల్‌లో ఈయన శరీరం ధరించి వచ్చిన దేవుడు అని (1తిమోతి 3:16) ఉన్నతస్థానము కలిగి వున్నాడు. ఇంకా వాస్తవంగా చెప్పాలంటే యావెయే యషువగా వచ్చాడని బైబిలు ఘంటాపథంగా బోధిస్తుంది. 1కొరింథీ 12:3.

ఇది చదివిన వెంటనే ఇంత చీప్‌గా (చులకనగా) యషువ మెస్సీయను చిత్రించి వ్రాసుకున్న ఖురాన్‌పై నాకు అసహ్యం ఏర్పడింది. బైబిలు చూపించిన ఉన్నతమైన స్థానం కన్నా ఇంకా అత్యున్నతమైన స్థానం ఖురాన్ యషువ మెస్సీయ పట్ల చూపించి ఉంటే బైబిలును వదిలేసి ఇస్లామ్‌ను స్వీకరించి ప్రపంచాన్ని ఒక ఊపు ఊపి ఉండేవాడ్ని. ఎందుకంటే నేను నమ్మిన **“యషువ మెస్సీయ”** ను నేను ఎరుగుదును. నేను 1982వ సం॥లో ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించినపుడు, ఆయన నాతో మాట్లాడాడు. ఆనాటి నుండి నేటి వరకు ఆయన సేవ నేను

చేస్తూనే వున్నాను. నేను క్రైస్తవ బోధకుల్లా దేవుని దాసుడ్ని కాదు, దేవుని ప్రేమికుడ్ని: క్రైస్తవ్యంలోనే ఎంతోమంది చెత్తగాళ్ళను, వాళ్ళ తప్పుడు సిద్ధాంతాలను, వాళ్ళ బానిసత్వ బ్రతుకును చూస్తున్నాను. అందర్ని వదులుకొని ఆయనతో సహవాసం చేస్తూ జీవిస్తున్న ఆశావాదిని నేను. అందుకే నాతో మాట్లాడిన ఆయనను నేను ఎరుగుదును. ఎన్నో శోధనలు, బాధలు, వ్యధలు, మోసకరమైన ఉరులు చూసాను అన్నిటిలోను ఆయన నన్ను కాపాడుతూనే వచ్చాడు. అలాంటి అత్యున్నతమైన దేవుడ్ని చీప్‌గా (చులకనగా) మాట్లాడుతుంటే ముస్లిమ్స్‌నే కాదు ప్రపంచంలో ఎవ్వరినీ వదిలిపెట్టను. అందుకే అసలు ఖురాన్ ఏమిటి? అందులో ఏముంది? అని 10సార్లు చదివాను. అప్పుడు అర్థం అయ్యింది ***ఖురాన్ బైబిలుకు వ్యతిరేకంగా వ్రాయబడిన సాతాను పుస్తకం అని! అది వేరొక సువార్త అని కూడా అర్థం అయ్యింది***. ముస్లిం సోదరులను సాతానుగాడు మోసం చేసాడు. 40 సం॥ల క్రిందట ఒక క్రైస్తవ బోధకుడు ముస్లిములు ఇష్మాయేలు సంతానమని చెప్పాడు. కాని బైబిలు చదివి చూస్తే ఇష్మాయేలు హెబ్రీయుడని ఋజువు అవుతుంది. అబ్రహాముగారి పెద్ద కుమారుడు హెబ్రీయుడని బైబిలు చెపుతుంటే, ముస్లిమ్ అని క్రైస్తవ బోధకుడు ఎలా చెప్పాడు? అబ్రహాముగారిని, హాగరుని, ఇష్మాయేలుని, శారాని, ఇస్సాకును దీవించినది యావె. అల్లాహ్ అనే పేరే వారికి తెలియదు. ఎడి 610 నుండి మహ్మద్ ప్రవక్త ద్వారా ఇశ్రాయేలీయులకి విరుద్ధంగా సాతాను ఖురాన్ రూపంలో శత్రుత్వం పెంచాడు. వాస్తవానికి ముస్లిములు – ఇశ్రాయేలీయులు అన్నదమ్ములు. రక్షణ, రక్షకుడు యూదులలో నుండే వస్తాడే గాని అరబ్బుల నుండి కాదు. ప్రపంచానికి రక్షణ యషువ మెస్సీయ నుండి మాత్రమే! క్రైస్తవులు కూడా యూదులను వెంబడించటం మాని రోమన్ కథోలిక్ సిద్ధాంతాలు పాటిస్తున్నారు. ముస్లిములు మహమ్మద్ సిద్ధాంతాలు పాటిస్తున్నారు. ఇద్దరికీ రక్షణ లేదు. నేడైనా క్రైస్తవులు – ముస్లిములు మీ పద్ధతులు మాని రక్షణకర్తయైన ***"యషువ మెస్సీయ"*** వైపు తిరిగి రక్షణ పొందండి. ***"యషువ యే యావె"*** అని విశ్వసించాలి. అలా విశ్వసించాలంటే మీకు పరిశుద్ధాత్మ ఉండాలి. వ్యర్థమైన వాదాలు వదిలి యషువ మెస్సీయను మీ స్వరక్షకుడిగా అంగీకరించి, మీ పాపములకు ప్రాయశ్చిత్తం చేసుకొని సత్యమైన మార్గం వెంబడించి పరలోక రాజ్యం చేరడానికి ప్రయత్నించండి. మన అందరి పరమతండ్రియైన ***"యషువ మెస్సీయ"*** మీ అందరికీ అట్టి మంచి ఆత్మ అనుగ్రహించును గాక!

## యషువ మెస్సీయ దేవుడు కాడు అనడానికి ముస్లిం అబద్ధ బోధకులు అడిగే ప్రశ్నలు - వాటికి సమాధానములు

**1. దేవుడు మార్పులేనివాడు (మలాకీ 3:6) కాని యేసు దేవుడైతే మానవునిగా ఎలా మారాడు?**

జ. యెలోహీమ్ మార్పులేనివాడే! యషువ మెస్సీయ నిన్న నేడు నిరంతరము ఏకరీతిగా ఉన్నాడు హెబ్రీ 13:8, యావె యెలోహీమ్ అని మీరు నమ్ముతున్నారు గదా! ఆయనే మానవునిగా కనిపిస్తూ, తన రూపములో నరులను చేసుకున్నప్పుడు, ఆయనే - ఈయన అయినపుడు మానవునిగా కనిపించడంలో ఆశ్చర్యం ఏముంటుంది? ఆది 1:27, 15:18, 18:1, 32:24-30, యెహెజ్కేలు 1:26.

**2. దేవుడు యేసుకన్నా గొప్పవాడు (యోహాను 14:28)**

జ. యషువ యే యావె / యెలోహీమ్ (దేవుడు) అని బైబిలు ఖండితంగా బోధిస్తూంది. అయితే యషువ మెస్సీయ యే యావె అని నమ్మలేని జనాంగం చెప్పే మాటలేమంటే యషువ మెస్సీయకు ఒక తండ్రి ఉన్నాడు ఆయన యావె అని : ఆయన వేరు, ఈయన వేరు అనేది వీరి ఉద్దేశ్యం.

- నీ తండ్రి యెక్కడ అని యూదులు అడిగారు యోహాను 8:19
- తండ్రిని మాకు చూపించు అని ఫిలిప్పు అడిగాడు యోహాను 14:7-9
- తండ్రి అనే పదాన్ని యషువ గూడార్థముగా చెప్పినట్లు యోహాను 16:25,26 ఋజువు చేస్తుంది.

ఆయనను ఎరగడమే తండ్రిని ఎరగడం అని చాలా క్లియర్‌గా యషువ మెస్సీయ చెప్పాడు. యోహాను 16:26వ వచనం ***ఆ దినమందు మీరు నా పేరిట అడుగుదురు గాని మీ విషయమై నేను తండ్రిని వేడుకొందునని మీతో చెప్పుట లేదని చెప్పాడు***. ఎందుకంటే ఈయనకు వేరుగా ఇంకొక తండ్రి లేడు యెషయా 9:6లోని శిశువు, కుమారుడు, రాజ్య భారము కలిగినవాడు, ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధానకర్తయగు అధిపతి అన్నీ ఈయనే; ఈయన ఆత్మరూపిగా యావెగా ఉండి శరీరం ధరించి భూమి మీదకి వచ్చి అనేక పాత్రలు పోషించాడు. శరీరంతో, శరీరంలో ఉన్నాడు. గనుక నా తండ్రి (నా ఆత్మ) నాకన్నా గొప్పవాడు అని అన్నాడు. దేవుడు ఆత్మ అనే సంగతి మనకు విధితమే గదా! ఆయన ఆత్మనే తండ్రిగా సంబోధించాడు.

నీతి స్వరూపుడవగు తండ్రీ!మహిమా స్వరూపుడవగు తండ్రీ! అంటూ ప్రార్థనలు చేసినట్లు మనం చూడగలం.

**3. యేసు సత్పురుషుడు కాడని ఆయనే ఒప్పుకున్నాడు (లూకా 18:19)**

ఙ. శరీరంతో ఉన్న వ్యక్తి పాపి అని బైబిలు చెప్తుంది రోమా 7:18–25, కాని యషువ మెస్సీయ పాపము లేనివాడని పరిశుద్ధాత్మ ఋజువు పరుస్తుంది 1పేతురు 2:22, హెబ్రీ 7:26, నా యందు పాపమున్నదని మీలో ఎవరు స్థాపించును అని యోహాను 8:46లో యషువ మెస్సీయ సవాల్ చేస్తున్నాడు.

ఒక న్యాయాధిపతి భార్య ఆయన నీతిమంతుడని సాక్ష్యం ఇచ్చింది మత్తయి 27:19. ఆయన నీతిమంతుడని పిలాతు సాక్ష్యం చెపుతున్నాడు మత్తయి 27:24. ఆయన నిరపరాధి అని ఇస్కరియోతు చెబుతున్నాడు మత్తయి 27:4 ఆయనను అపహసించినవారే ఆశ్చర్యపడ్డారు మత్తయి 27:54. ఇక్కడ ఆయనకు సద్బోధకుడా! అని సంబోధించింది ఒక అధికారి. ఒక సామాన్య, చదువు–సంస్కారం లేనివాడు కాడు. ఆ అధికారి ఈయనను యెలోహీమ్ గానే గుర్తించాడు. అయితే యషువ మెస్సీయ, తను చేసే కార్యములనుగాని, తననుగాని ప్రసిద్ధి చేయవద్దని వారి ఆజ్ఞాపించాడు. మత్తయి 9:30, 12:6. అలాంటిది ఆయనను దేవుడుగా ప్రసిద్ధి చేయాలని ఎలా కోరుకుంటాడు? ఆయన దేవుడు అనే సంగతి ఆయన ఎవరెవరికి వాళ్ళకే చెప్పాడు. లూకా 8:39, యోహాను 10:33. యూదులకు ఖండితంగా చెప్పాడు ఆయన దేవుడని; నేనే అనే మాట నిర్గమ 3:15లో యావె, అదే మాట యోహాను 8:58లో నేనే యావెను అని యూదులకు చెప్పాడు. ఇదేమాట గ్రీకులో "ego eimi" అనివుంది. I am the Living God అని 307 times Aramic Bible లో వుంది.

- యెషయా ప్రవక్త ఈయనను దేవుడని ప్రకటించాడు (యెషయా 7:16 – మత్తయి 1:21) ఇమ్మానుయేల్ అంటే దేవుడు మనకు తోడని అర్థం.
- దేవుడు (యావె) తన స్వరక్తమిచ్చి సంపాదించిన సంఘం అ.కార్య 20:28
- రోమా 9:3, 1 కొరింధీ 12:3, కొలస్సీ 2:9, తీతు 2:13, 1 తిమోతి 3:16, మొదలగు వాక్యములు ఆయన దేవుడని ఋజువు చేస్తున్నవి. దేవుడు సత్పురుషుడు కాక, నీవు – నేనూ సత్పురుషులమా? యషువ మెస్సీయ సత్పురుషుడని మీ ఖురానే చెబుతుంది ఒకసారి చూస్తావా? (సురా 3:45–48, 19:19) మీ అల్లాయే ఒప్పుకుంటున్నాడు కదా!

**4. రెండవ రాకడ గూర్చి తెలియదన్నాడు (మార్కు 13:32) దేవుడైతే అది తెలియాలి గదా!**

ఙ. ఆయనకు అన్నీ తెలుసు. యోహాను 2:24,25, ఆయన ఎవరికి ఏమి చెప్పాలో, ఎప్పుడు చెప్పాలో, ఎలా చెప్పాలో అలాగే చెప్పాడు, అలాగే చేసుకుంటూ వెళ్ళాడు. ఉపమానరీతిగా బోధించేవాడు, ఎందుకలా అంటే ఏమిచెప్పాడో మీరే చదవండి. మత్తయి 13:10–35. చదివారుగదా! ఇప్పుడు అదే అధ్యాయంలో శిష్యులు అడుగుతున్నారు 36వ వచనం. అంటే వాళ్ళకే అర్థంకాలేదు. వాళ్ళకు అర్థం అవుతాదని 11వ వచనంలో చెప్పాడు గదా! మరి ఎందుకు అర్థం కాలేదు? అందుకే మార్కు 4:13లో శిష్యులను యషువ అడుగుతున్నాడు. ఈ ఉపమానము మీకు తెలియలేదా? అలాగైతే ఉపమానములన్నియు మీకేలాగు తెలియుననెను. లూకా 8:5–15 వరకూ కూడా చదవండి.

v కొన్ని విషయాలు గూడార్థంగా చెప్పాడు యోహాను 16:24,25

v కొన్ని సహించలేరు గనుక చెప్పలేదు యోహాను 16:12

సత్యస్వరూపియైన ఆత్మ వచ్చి సమాజమును, అపోస్తులులను నడిపిస్తున్న సమయంలో కూడా ప్రజలు వినే స్థితిలో లేనందున / మందులైనందున అక్కడ కూడా పరిశుద్ధాత్మ వివరపరచలేదు హెబ్రీ 5:11.

**5. యేసు "మన దేవుడు ఒక్కడే" (మార్కు 12:29) అని అన్నాడు. అంటే యేసుకు కూడా ఒక దేవుడు ఉన్నాడనే గదా?**

జ. అది పాత నిబంధనలోని ఒక వాక్యము ఆయన ఎత్తి ఇక్కడ మాట్లాడుచున్నాడు.

ఇశ్రాయేలు వినుము ***"మన దేవుడైన"*** యావె అద్వితీయుడగుయావె. ద్వితీ 6:4, ఇదే వాక్యం మార్కు 12:29లో యషువ మాట్లాడాడు. అంటే ఆయనకు ఇంకో దేవుడున్నాడని కాదు.

**6. యేసు ఇలా కూడా అన్నాడు "నా దేవుడు మీదేవుడు" (యోహాను 20:17)**

జ. ఇక్కడ నీవు గమనించవలసిన విషయాలు రెండు వున్నాయి.

1) మొదట నీ విశ్వాసము ఏమిటో పరీక్షించుకో. 2) బైబిలుతో పోలిస్తే నీ విశ్వాసం సరిపోతుందా? ముస్లింవైన నీవు, ఖురాన్ నమ్మే నీవు "నా దేవుడు – మీ దేవుడు" అని యషువ మెస్సీయ అన్నాడని నవు నమ్మితే; నీ ఖురాన్‌లో వ్రాయబడిన ఈ మాట (సురా 4:157,158) పచ్చి అబద్ధం అని నీవు అంగీకరించాలి. యషువ మెస్సీయ చనిపోలేదు, శిలువకు ఎక్కలేదు ఇంకో వ్యక్తి రూపొందించబడ్డాని నీ ఖురాన్‌లో వ్రాయబడిన వాక్యం ప్రకారం ఈ మాట అన్నది యషువ మెస్సీయ కాదని అంటే దానికి నీ సమాధానం ఏమిటో చెబితే, "మన దేవుడు" అనే మాట బైబిల్లో యావె ఇశ్రాయేలు ప్రజలతో మాట్లాడినపుడు కూడా అన్నాడు. అంటే యావెకి కూడా మరో దేవుడు ఉన్నట్లా? యషువ మెస్సీయ వివాదాస్పద గురుతు లూకా 2:34, తన స్వంత జనాంగమైన ఇశ్రాయేలు ప్రజలతోనే అనేకులు రక్షింపబడడానికి–అనేకులు నాశనమవ్వడానికి ఆయన ఒక అడ్డుబండగా ఉన్నాడు. ఆయన నరుడు (1తిమోతి 2:5) శరీరం ధరించిన దేవుడు (1తిమోతి 3:16) కూడా; ఆయన 100% మానవుడు, 100% దేవుడు. ఆయన మధ్యవర్తి (1తిమోతి 2:15) మహాదేవుడు (తీతు 2:13) నీకు ఆయన ఎలా అర్థం అవుతున్నాడు? అది ముందుచూడు.

**7. యేసు సాగిలపడి దేవుడ్ని ప్రార్థించాడు (మత్తయి 26:39) ఆయన ఎలా దేవుడవుతాడు?**

జ. యషువ మెస్సీయ సకల మానవాళికి మార్గదర్శకుడు అందుకే మనము తన అడుగు జాడలయందు నడుచుకున్నట్లు ఆయన మాదిరిగా ఆ పనులు చేసి చూపించాడు 1 పేతురు 2:21 యోహాను 13:14,

**8. యేసు శోధింపబడ్డాడు (మత్తయి 4:1) కాని దేవుడు శోధింపబడడు (యాకోబు 1:13)**

జ. ఇక్కడ శోధింపబడుతున్నది దేవుడు కాదు, దేవుడు ధరించిన శరీరము (హెబ్రీ 10:5)

శోధన శరీరానికే గాని ఆత్మకు ఉండదు.

**9. దేవుడు అబద్ధమాడుటకు మానవుడు కాదు, పశ్చాత్తాపపడుటకు ఆయన నరపుత్రుడు కాదు (సంఖ్యా 23:19)**

జ. నిజమే, అబద్ధమాడే విషయంలో దేవుడు మానవునిలాంటివాడు కాదు, కాని ఆకారానికి దేవుడు మానవుడే; ఆది 1:27, 14:18,19, 18:1,32:24. పశ్చాత్తాపము అంటే ఘోరమైన పాపాలు చేసి మానవుడు పశ్చాత్తాపపడతాడు, కాని ఆయన అలాంటి పశ్చాత్తాపం పడే వాడు కాదు. అయినా ఒకసారి ఆది 6:6 చదువు. అటులనే 1 సమూ 15:35 కూడా చదువు. బైబిలు రెండంచుల ఖడ్గం, ఒక అంచు మాత్రమే చూడకు రెండవ అంచు కూడా చూడు తెలుస్తుంది.

**10 దేవుడ్ని ఎవరూ చూడలేదు (1 యోహాను 4:20) కాని యేసును చూసారు. గనుక యేసు దేవుడు కాదు.**

జ. దేవుడ్ని ఎవ్వరూ చూడకపోవడమేమిటి? ఆత్మ రూపిగా వున్నప్పుడు ఎవ్వరూ చూడలేకపోవచ్చును. కాని దేవునికి ఒక దైవ సంబంధమైన దేహము ఉంది. అప్పుడు కొంతమంది చూసారు.

- ఆదాము – హవ్వలు చూసారు .............................. ఆది 3:8
- యాకోబు చూసాడు.............................................. ఆది 32:30
- మనోహ – అతని భార్య చూసారు న్యాయాధి.................. 13:22,23
- మోషే చూసాడు................................................. నిర్గమ 32:23
- 70 మంది ఇశ్రాయలీయుల పెద్దలు చూసారు........... నిర్గమ 24:9–11
- హృదయ శుద్ధిగల వారు చూస్తున్నారు ........................ మత్తయి 5:8
- ప్రవక్తలు దర్శనరూపంలో చూసారు.. 1 రాజులు 22:19, యెషయా 6:1
- సౌలు చూసాడు ........................... అ॥కార్య 9:27, 1 కొరింథీ 9:1
- నేటికీ అనేకమంది చూస్తూనే ఉన్నారు. నీకు ఇంకా కనబడలేదా?

**11. దేవుడు ఎల్లప్పుడు ఉండువాడు (హబక్కుకు 1:12) యేసు అలా కాదు గదా?**

జ. అయనకేమి అయ్యింది. నిన్న, నేడు, నిరంతరము ఆయన ఒకే రీతిగా ఉన్నాడు గదా! హెబ్రీ 13:8. యుగయుగములకూ ఆయన అలాగే వుంటాడు.

**12. యేసుని ప్రజలందరూ ఈయన దేవునినుండి పంపబడిన ఒక ప్రవక్త అని సాక్ష్యం ఇచ్చారు (మత్తయి 21:10,11)**

జ. ప్రజల సంగతి తరువాత చూద్దాం గాని, యషువ కేవలం ఒక ప్రవక్త గాని ఇంకేమీ కాదని మీ ఖురాన్ అంటుంది కదూ! (సురా 5:75) కానీ బైబిల్లో యషువ మెస్సీయ తనని గూర్చి

తను ఏమి చెప్పాడో తెలుసా?

- v ప్రవక్తనని చెప్పాడు ...................... మత్తయి 13:57- ద్వితీ 18:18
- v ప్రవక్తకన్నా గొప్పవానినని చెప్పాడు ......................... మత్తయి 11:9
- v దేవుడను అని కూడా చెప్పాడు.......................... యోహాను 10:33

ప్రజలు ఏమన్నారో ఈ వాక్యం చదువు............... మత్తయి 16:13-20.

**13. నేనే మీ దేవుడ్ని అని యెహోవ ప్రకటించాడు (యెహెజ్కేల 20:2) కాని యేసు ఎప్పుడు నేను దేవుడ్ని అని చెప్పలేదు.**

జ. ఆయనే - ఈయన అయినప్పుడు ఆయన చెబితే ఈయన చెప్పినట్లు కాదేంటి? ఈయన నీకోసం మరలా స్పెషల్‌గా చెప్పాలా? యోహాను 8:24,28

**14. యేసు రాకకు అసలు కారణం సువార్త ప్రకటించడం (మార్కు 1:38) బలియాగం కాదు.**

జ. యషువ మెస్సీయ వచ్చిందే చనిపోవడానికి అని ఆయనే చెప్పాడు ఈ వాక్యాలు చూడు; మత్తయి 20:28 అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను. మార్కు 10:45 అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెననెను. మత్తయి సువార్త దగ్గరనుండి ప్రకటన గ్రంథం ఆఖరి వరకు 193 రిఫరెన్సులు మెస్సీయ చనిపోయి తిరిగి లేచాడని ఋజువు చేస్తున్నాయి. దాన్ని మా పత్రిక "సత్యమునకై పోరాటం" జనవరి-ఫిబ్రవరి 2016లో ప్రచురించాము. విజయవాడ డిబేట్ దగ్గర చాలామంది ప్రముఖ ముస్లిమ్ సోదరులకు ఇచ్చాము. కాని ఇంతవరకు ఎవరు సమాధానం ఇవ్వలేదు. యషువ మెస్సీయ చనిపోలేదు అని మీ ఖురాన్ బోధిస్తున్నది పచ్చి అబద్ధమే కాని (సురా 4:157, 3:54-55) బైబిలు చెబుతున్నది అక్షరాలా సత్యమే.

**15. యేసు ఒక దాసుడు (మత్తయి 10:24, 12:18, 24:45) యోహాను 13:16 దాసుడు దేవుడెలా అవుతాడు?**

జ. నిజమే, ఆయన దాసుని స్వరూపము ధరించుకొనివచ్చిన దేవుడు (ఫిలిప్పీ 2:7). ఆయన పరిచర్యలో ఇదొక భాగం. వాస్తవానికి దాసుడు అని మీ ఖురాన్ చెపుతుంది (సురా 43:59) కాని బైబిలు శరీరం ధరించి వచ్చిన దేవుడు (1తిమోతి 3:16) అని చెప్తుంది. గ్రీకులో ఈ వాక్యం థియోస్ అని వుంది. థియోస్ అంటే దేవుడు అని, దాసుడు అని కాదు. కాని దాసుడు/సేవకుడు అనేది ఆయన పాత్రలలోని ఒక భాగం మాత్రమే.

**16. యేసు ఒక ప్రవక్త (మత్తయి 8:20, 13:16, 21:11), (మార్కు 6:4,15, 9:37) (లూకా 7:16, 9:8, 9:19) (యోహాను 13:17, 7:16, 1:14, 7:40) ప్రవక్త దేవుడెలా అవుతాడు?**

జ. ద్వితీ 18:18 ప్రకారం దాని నెరవేర్పుగా యషువ మెస్సీయ ప్రవక్త కూడా పోషించాలి. అందుకే ప్రజలు ఆయనను ప్రవక్తగా గుర్తించారు.

v జనసమూహం ప్రవక్త అన్నారు ..................................... మత్తయి 21:11

v యషువ మెస్సీయ ప్రవక్తగా చెప్పుకున్నాడు........ మత్తయి 13:57, మార్కు 6:4

v ప్రజలు ప్రవక్త అంటున్నారు .......................... మార్కు 6:15, మత్తయి 16:

v సమరయ స్త్రీ ప్రవక్త అంది........................................ యోహాను 4:19

v పుట్టుగుడ్డివాడు ప్రవక్త అన్నాడు .................................. యోహాను 9:17

ఇలా చాలామంది ఒక ప్రవక్త అనుకున్నారు. కాని ఈయన

j ప్రవక్తకన్నా గొప్పవాడు మత్తయి 11:9

j యోనాకన్నా గొప్పవాడు మత్తయి 12:41

j సోలోమోను కన్నా గొప్పవాడు మత్తయి 12:42

j దేవాలయం కన్నా గొప్పవాడు మత్తయి 12:6

j మోషే కన్నా శ్రేష్ఠుడు హెబ్రీ 3:4

j సాక్షాత్తూ శరీరం ధరించి వచ్చిన దేవుడు – యోహాను 1:1,14

j సమాజం కొరకు రక్తం కార్చిన దేవుడు – అ॥కార్య 20:28

కేవలం ఒక ప్రవక్త మాత్రమేనని ఏదో కూరలో కరివేపాకు తీసిపారేసినట్టుగా చాలా చీప్‌గా (చులకనగా) మీ ఖురాన్‌లో వ్రాసుకున్నారు (సురా 5:75) ఖురాన్‌లో ఈ మాట చదివాక, నాకు చాలా నీచం అనిపించింది. ఖురాన్ మీద ఉన్న గౌరవం కూడా పోయింది.

**17. యేసు మనుష్యకుమారుడు – మత్తయి 5:19, 17:22, 8:20, 18:11, 26:2) (లూకా 9:22) (యోహాను 5:27). ఒక మనుష్య కుమారుడు దేవుడెలా అవుతాడు?**

జ. మనుష్యకుమారుడు, దేవుని కుమారుడు, దావీదు కుమారుడు, అబ్రహాము కుమారుడు, పెండ్లి కుమారుడు అనునవి ఆయనకు ఉన్న 200 బిరుదుల్లో అవి కొన్ని. వాస్తవానికి అవి అన్నీ బిరుదులే గాని అక్షరార్థంగా తీసుకోవలసినవికావు. ఆయన యషువ = అంటే యావె రక్షకుడు. య అంటే యావె, షువ అంటే రక్షకుడు, య అనేది యావె యొక్క సంక్షిప్త నామము. (కీర్తనలు 68:4 NKJV బైబిల్ చూడండి)

**18. యేసు తనంతటతానే ఏమీ చేయలేడు (యోహాను 5:30) అన్ని అధికారాలు తన తండ్రి ఇస్తేనే ఇతను పొందుకున్నాడు. ఇతను దేవుడెలా అవుతాడు?**

జ. యషువ యే యావె అని బైబిలు ఖండితంగా బోధిస్తుంది. 1 కొరింథీ 12:13 హెబ్రీ బైబిలు చూడండి, అటులనే గ్రీకు బైబిలు కూడా చూడండి. త్రిత్వం, దిత్వం అనునది బైబిల్లో లేదు. ఆకాశానికి–భూమికి–పాతాళానికి ఒక్కడే దేవుడైనపుడు, ఆ దేవుడే శరీరం ధరించి భూమి మీదకి వచ్చినపుడు వేరొకడు ఎక్కడ వుంటాడు? రెండో వ్యక్తికి గాని, మూడవ వ్యక్తికి గాని స్థాన మెక్కడుంటుంది? అంటే ఖచ్చితంగా ఈయనే అన్నీ చెయ్యాలి. 'తండ్రీ' అనే పదము

ఒక్క యోహాను సువార్తలోనే 114 సార్లు వ్రాయబడింది. నేనే తండ్రిని అని ఆయన క్లియర్ చేయడం కూడా జరిగింది (యోహాను 8:19, 14:7,9, 16:25,26) అటులనే తండ్రి–కుమారుడు అనేది ఒక మర్మం అని మత్తయి 11:27, లూకా 10:22 వాక్యములు ఋజువు చేస్తున్నాయి. ఇద్దరు అని చెప్పుకోవడానికి ఆస్కారము లేదు. 1 యోహాను 2:22 తండ్రిని – కుమారుని అంగీకరించడం అంటే యషువ మెస్సీయ బోధను అంగీకరించడమేనని 2 యోహాను 9వ వచనం రూఢిపరుస్తుది. 1 యోహాను 2:23 వాక్యం అర్థం అయితే ఈ సమస్య తీరిపోతుంది. యషువ మెస్సీయ 'తండ్రి' అనే పదాన్ని ఉపయోగించడం ద్వారా, దానిని గూడార్థంగా వాడటంవల్ల (యోహాను 16:25,26) ఆయన మాటలను అపార్థం చేసుకుని దిత్వసిద్ధాంతమును తయారుచేసారు. 'నేనే ఆయనను' అనేమాట యషువ మెస్సీయ అనేక సందర్భాలలో వాడినా నేనే–ఆయనను అనగా 'నేనే–యావెను' అని మాత్రం ఖండితంగా బైబిలు ఋజువు పరుస్తుంది. (యోహాను 8:24,28, 5:58) 'నేనే ఆయననని' వారితో చెప్పగా వారు వెనుకకు తగ్గి నేలమీద పడిరి యోహాను 18:6. ఎందుకు నేలమీద పడిపోయారు? ఒకసారి ఆలోచించండి. యషువయే యావె అని బైబిలు ఘంటాపథంగా బోధిస్తుంది. దినిన ఖురాన్ తిరస్కరిస్తుంది. (సురా 4:71, 5:72) ఇది మీ సమస్య మా సమస్యకాదు.

యషువ మెస్సీయ తనంతట తానే ఈ పనులన్నీ చేసాడు. ఈ వాక్యాలు చదివి తనంతట తానే చేసాడా లేక వేరెవరైనా ఈయనకు సహాయం చేసారా చెపుతావా? అయితే ఈ వాక్యాలు చదువు. మత్తయి 16:21, 17:23, 20:19, 27:63, 28:6,7,మార్కు 8:31, 9:31, 10:34, లూకా 9:22, 18:33, 24:7,46, యోహాను 2:19, 21:14,1 కొరింథీ 15:4 ప్రకటన 1:18, 2:28

**19. యేసు తనని ఆరాధించమని ఎక్కడ చెప్పలేదు. దేవుణ్ని ఆరాధించమని చెప్పాడు (మార్కు 12:29) ఈయన దేవుడెలా అవుతాడు?**

జ. ఒకసారి ఇంగ్లీషు బైబిలు తీసుకుని ఈ వచనాలన్నీ చదువు. మత్తయి 2:11, 8:2, 9:18, 14:33, 15:25,18:36, 28:9,17, మార్కు 5:6, మార్కు 15:19 లూకా 24:52,యోహాను 9:38, హెబ్రీ 1:6, ప్రకటన 5:14

అ॥కార్య 16:14, 18:7. ఆయనను ఆరాధించిరి అని వ్రాయబడివుంది. ఈ విషయంలో కూడా నీ ఖురాన్ తప్పు చెపుతుంది (సురా 5:116,117)

**యషువ మెస్సీయ ఆరాధించబడ్డాడు**

| | | |
|---|---|---|
| 1. | మత్తయి 2:11 | తూర్పుదేశపు జ్ఞానులు ఆరాధించిరి |
| 2. | మత్తయి 14:33 | శిష్యులు ఆయనను ఆరాధించిరి |
| 3. | మత్తయి 28:9 | స్త్రీలు ఆయనను ఆరాధించిరి |

4. లూకా 24:52 శిష్యులు ఆయనను ఆరాధించిరి

5. మత్తయి 4:10 ప్రకారం దేవుడు మాత్రమే ఆరాధనకు పాత్రుడు

6. హెబ్రీ 1:6 దేవదూతల సహితం ఆయనను ఆరాధించిరి

7. మత్తయి 8:2 కుష్టురోగి వచ్చి ఆరాధించాడు

8. మత్తయి 28:17 వారు ఆయనను ఆరాధించిరి

9. యోహాను 9:.38 ఆయనను ఆరాధించెను

10. ప్రకటన 5:14 పెద్దలు ఆరాధించిరి

11. మత్తయి 9:18, 15:25, 18:26, మార్కు 15:19, అ॥కార్య 16:4, 18:7 మొదలగు వాక్యములు కూడా ఆయనను ఆరాధించిరి అని చెప్పుట గమనించగలము. Worshipped అని ఇంగ్లీషు బైబిల్లో వ్రాయబడి వుంది.

**20. యేసే దేవుడైతే ఆ పంపిన వాడెవడు? (యోహాను 7:16)**

జ. పంపినవారు ఎవడు? అని అడుగుతున్నావు గాని, అసలు వచ్చినవాడు ఎవడో చూస్తావా? ఒక్కసారి యెషయా 35:3-6 చదివి దాన్ని మత్తయి 11:2-6 వరకూ చదివి నీకు ఏమి అర్థం అయ్యిందో నాకు చెప్పు. ఎందుకంటే ఈ విషయం బాప్తిస్మమిచ్చు యోహానుకి అర్థం అయ్యింది. ఇంతకీ నీకు ఏమి అర్థం అయిందో చెపితే సంతోషిస్తాను.

**21. ఎలోయీ, ఎలోయీ లామా సబక్తానీ (మార్కు 15:34) అని యేసువారు పనికాదు. వాస్తవంగా వారు అల్లాహ్ నే పిలిచారు.**

జ. ఏలీ, ఏలీ లామా సబక్తానీ అనేది కరెక్టు: ఎందుకంటే అది కీర్తనలు 22:1 లోని ప్రవచనం. పాత నిబంధన గ్రంథం హెబ్రీలో వ్రాసారు మత్తయి 27:46, హెబ్రీలో ఏలీ, ఏలీ లామా సబక్తానీ అనే వుంది. పైగా నీ ఖురాన్ ప్రకారం ఆయన చనిపోలేదు గనుక (సురా 4:157) నీవు ఆయనను యేసువారు అనడం దిగజారుడుకు నిదర్శనం. నీ విశ్వాసం మీద నీవు కరెక్టుగా నిలబడు.

**22. యేసువారు మాట్లాడింది అరామయిక్, హెబ్రీకాదు.**

జ. యషువ అనే ఆయన పేరు హెబ్రీపేరు, వారి కాలంలో ఆయన సమాజమందిరంలోనికి వెళ్ళి చదివిన గ్రంథం కూడా హెబ్రీలోనే లూకా 4:16-21. ఆయనను మ్రానుకెక్కించి చంపినపుడు, ఆమ్రానుపై వారు వ్రాసిన విలాసము మూడు భాషల్లో వ్రాసారు.

హెబ్రీ, గ్రీకు, రోమా (యోహాను 19:20) ఆరామయిక్ ఎక్కడ? మరి అరామయిక్‌లో గాని అరబ్బీలో గాని ఎందుకు వ్రాయలేదు? ఆఖరికి ఆయన అపోస్తలుడైన సౌలుని పిలిచినపుడు కూడా హెబ్రీ బాషలోనే మాట్లాడి తన పేరు యషువ అని చెప్పాడు అ॥కార్య 26:14-18, గనుక మీరు భ్రమపడుతున్నట్లు ఆయన పేరు ఈసా కూడా కాదు, క్రైస్తవులు నటిస్తున్నట్లు

యేసు కూడా కాదు. యషువ అంటే యావె రక్షకుడు అని:

**23. యావె అనే పేరు కేవలం నాలుగు అక్షరాల కలయికతో కల్పించిన పేరు. YHWH అందులో VOWELS, లేవు. అవి లేకుండా యావె అని మీరు ఎలా అంటున్నారు?**

జ. YHWH యోద్, హె, వావ్, హె అది హెబ్రీ : ఇప్పుడు చూడు Yod, Hey, Wov, Hey : a,e,i,o,u లు కదూ! Yod, Hey, Wov, Hey VOWELSలో a, e, o, e VOWELS ఉన్నాయా? లేవా? మరీ కోడిగుడ్డుకు ఈకలు తీసే విమర్శలు చెయ్యకండి.

**24. అల్లాహ్ అనే పేరు అరబ్బిక్ బైబిల్లో ఉంది. ఆది 1:1, మరియు యోహాను 3:16లో చూడండి "అల్లాహ్" అని వుంది.**

జ. బైబిలు వ్రాయబడింది హెబ్రీలో : హెబ్రీలో దేవుడ్ని "యెలోహీమ్" అని అంటారు. హెబ్రీ బైబిల్లో "యెలోహీమ్" అనే వుంది. అరబిక్ అనునది తర్జుమా చేయబడింది. అరబ్బీలో దేవుడ్ని అల్లాహ్ అంటారు గనుక అలా తర్జుమా చేసారు. అల్లాహ్ అంటే దేవుడు అనే గాని అది దేవుని పేరు కాదు. గనుక మీకు అరబ్బీ బాగా వచ్చునుకుంటున్నాను. మీరు ఒకసారి ఈ క్రింది వాక్యములు అరబ్బీలో ఎలా ఉన్నవో చూడండి :

1) ఆదికాండం 3:1 దేవుడైన యెహోవ

2) ఆదికాండం 4:1, 26 యెహోవ దయవలన, యెహోవ నామమున అన్న దగ్గర అరబ్బీలో ఏమని వ్రాసి వుందో కాస్త పంపించండి

**25. యేసుని ఒక్కరినే దేవుడని బైబిలు చెప్పడం లేదు, దేవదూతలను, మోషేను, న్యాయాధిపతులను కూడా, దేవుడు అని సంబోధించాడు నిర్గమ 7:1, కీర్తనలు 82:3**

జ. దేవదూతలు, మోషే, న్యాయాధిపతులు సృష్టికర్తలా? లేక యషువ మెస్సీయ లాంటి గొప్ప వ్యక్తులా? ఇప్పుడు మోషే, న్యాయాధిపతులు ఎక్కడున్నారు? యషువ మెస్సీయ ఎక్కడున్నాడు? అన్నెందుకు అసలు మీ "అల్లాహ్" ఎక్కడున్నాడు? చూపించండి. యావె – అల్లాహ్ ఒక్కడే అని మాత్రం చెప్పకండి. అది జరగని పని. ఎందుకంటే యావె యే యషువ అని బైబిలు ఖండితంగా బోధిస్తుంది. క్రైస్తవ ప్రపంచానికే ఈ మర్మం అర్థం కాక, త్రిత్వము, ద్విత్వము అనే తప్పుడు సిద్ధాంతాలతో కాలక్షేపం చేస్తున్నారు. మీ ఖురాన్ ప్రకారం "యషువని యావె అనేవాడు అవిశ్వాసి అని ఉంది. (సురా 5:72) త్రిత్వాన్ని కూడా మీ ఖురాన్ ఖండిస్తుంది కదా! (సురా 7:73). కాని మా బైబిల్ "యావె యే యషువ" అని నరికి మరీ బోధిస్తుంది. అది కేవలం పరిశుద్ధాత్మ ఉన్నవారికి + హెబ్రీ లేఖనములను పరిశీలించిన వారికి మాత్రమే తెలుస్తుంది 1కొరింథీ 12:3. గనుక ఆయన మాత్రమే నిజమైన వెలుగు, నిజమైన దేవుడు యోహాను 1:1–5,8,9. యషువ మెస్సీయ వెలుగైన దేవుడు :

**26. మ్రాను మీద వ్రేలాడదీయబడినవాడు శాపగ్రస్తుడు అని మీ బైబిలే చెపుతుంది ద్వితీ 21:22,23. అలాంటి శాపగ్రస్తుడు మీకు రక్షకుడేంటి? మీకు దేవుడేంటి?**

జ. మరణ శిక్షకు తగిన పాపం చేసిన వానికి వేసే శిక్ష అది అని ద్వితీ 21:22,23 చెపుతుంది. మరణానికి సంబంధించిన దుష్కార్యము ఆయన చేయలేదని పిలాతు గ్రహించాడు, చెప్పాడు మత్తయి 27:23 – మార్కు 15:14, లూకా 23:4,14,22, యోహాను 19:4, కాని ఆయన నోరు తెరిస్తే మ్రానుకి ఎక్కవలసిన అవసరత ఉండదు. నోరు తెరవకుండానే పాపం లేని వాడని సాక్ష్యం పొందాడు. ఆయన వచ్చింది చనిపోవడానికే మత్తయి 20:28, మార్కు 10:45. ఆయన లోక పాపమును తన రక్తం చిందించుట ద్వారా తీసివేయడానికి వచ్చిన గొఱ్ఱెపిల్ల (యెషయా 53వ అధ్యాయం) గనుక మౌనం వహించి మరణం పొందాడు. పాపము వలన వచ్చు జీతం మరణం. మనం పొందవలసిన మరణం ఆయన పొందాడు. ఆ గ్రహింపు లేని మూర్ఖులు మాత్రమే ఆయనను శాపగ్రస్తుడంటారు గాని పరిశుద్ధాత్మ ఉన్న వాడెవడూ అలాంటి మాట అనడు (1కొరింథీ 12:3)

v ఇందుచేత దేవుని ఆత్మ వలన మాటలాడు వాడెవడును యషువ శాపగ్రస్తుడని చెప్పడనియు... 1కొరింథీ 12:3ఆయన పాపిగా అయ్యింది శాపగ్రస్తుడుగా అయ్యింది (గలతీ 3:14). నీకోసం – నా కోసం మాత్రమే : అది గొఱ్ఱెపిల్లగా ఆయన పోషించిన పాత్ర. కాని రేపు రానున్నది కొదమసింహంగా.... ప్రవక్తలను పంపించేది (మత్తయి 23:24) రేపు చనిపోయిన ప్రవక్తలందరినీ మృతుల పునరుత్థానముతో లేపేది కూడా యషువ మెస్సీయయే; నేను పునరుత్థానమును జీవమునైయున్నానని చెప్పెను (యోహాను 11:25) ఆయన దేవుడు (యోహాను 11:22). *మైటీ మెస్సెంజర్, మైటీ ప్రొఫెట్* కాదు *మైటీ గాడ్* కూడా కాదు. *ఆల్‌మైటీ గాడ్, హై లెవెల్ ఆప్షన్.*

**27. దేవుడు వెలుగు ఆయనను ఎవరూ చూడలేరు సమీపించలేరు యేసువారిని అందరూ చూసారు? ఆయన దేవుడెలా అవుతాడు (1తిమోతి 6:16)**

జ. దేవుడు వెలుగే, నిజమైన వెలుగు. కాని దేవునికి ఒక రూపం కూడా వుంది. ఆయనకు థియోఫనీ బాడీ కూడా వుంది. ప్రవక్తలందరూ ఆయనను సింహాసనం మీద కూర్చోవడం చూసారు అది దర్శనరూపంలోనైనా కావచ్చు వేరే ఏవిధంగానైనా కావచ్చును. 1 రాజులు 22:6, 2దిన 18:18, యెషయా 6:1–4, యెహెజ్కేలు 1:26, దానియేలు 7:9,10 ఇర్మియా 1:4. బాబెలు గోపురాన్ని పడగొట్టడాన్కి వచ్చినప్పుడు ఆయన తన దూతలతో మాట్లాడి ఆయన వచ్చినట్లు చూడగలం ఆది 11:4–9. అబ్రహాము దగ్గరికి ముగ్గురు మనుష్యులుగా వచ్చారు. ఇద్దరు దూతలు + యావె : ఆది 18:1–35. అప్పుడు అబ్రహాము కూడా మనిషి ఆకారంలో వున్న యావెని చూసాడు, ఆయనతో మాట్లాడాడు. ఆయనే యషువ అందుకే అబ్రహాము నన్ను చూచెను అని యోహాను 8:58,59లో అంటున్నాడు. అబ్రహాము కంటే ముందున్నవాడు, ఆదామును సృజించినవాడు యావె కాక మరెవరు? ఇశ్రాయేలు పెద్దలు, మనోహ, యాకోబు, నోవాహు మొదలగు వారంతా ఆయనను చూసారు. అప్పుడు ఆయనను చూచిన వారెవరూ గుడ్డివాడు కాలేదు. కాని యషువ ఆరోహణుడై తేజోమయ్యుడయ్యాక

(1తిమోతి 3:16) అపోస్తలుడైన సౌలు ఆయనను చూడలేక గ్రుడ్డివాడయ్యాడు. అ॥కార్య 9:3, 22:6, 26:13. గనుక దేవుడు వెలుగు రూపంలో ఉంటే ఎవరూ చూడలేరు. కాని మరలా అదే సౌలు ప్రభువును నేను చూసాను అని చెప్తున్నాడు. అ॥కార్య 9:27, 1కొరింథీ 9:1, 2తిమోతి 4:17 ప్రభువు నా ప్రక్క నిలిచి నన్ను బలపరచెను అని అంటున్నాడు. అదే విధంగా దేవుడు ఆత్మరూపిగా ఉంటే ఆయన చనిపోవడాన్కి కూడా అవకాశం లేదు. అందుకే శరీరధారిగా వచ్చి సంఘము కొరకు రక్తం కార్చాడు. అ॥కార్య 20:28

**28. యేసువారు సర్వజ్ఞాని కాడు ఎందుకంటే, *రెండవ రాకడ గూర్చి ఆయనకు తెలియదు : మత్తయి 24:36, పరలోకపు విషయాలు తెలియవు : మత్తయి 20:23, అంజూరపు చెట్టున ఏమున్నవో తెలియదు : మార్కు 11:12-14, కాలములు సమయములు తెలియవు : అ॥కార్య 1:6,7, ముట్టినదెవరో గ్రహించలేదు : మార్కు 5:30 యెహోవ దేవుడు గనుక ఆయనకే అన్నీ తెలుసు***

జ. ఆయనకు అన్నీ తెలుసు. నీవు అనుకున్నంత తింగరి దద్దమ్మ కాదు. యోహాను 2:24,25. ఒకసారి ఫిలిప్పును ఎలా పరీక్షించాడో చదువు యోహాను 6:5-14, మరోసారి ఒక స్త్రీ యొక్క విశ్వాసాన్ని ఎలా పరీక్షించాడో చదువు మత్తయి 15:21-28. తలంపులు గ్రహించాడు మత్తయి 9:4, 12:14,15,25, 22:18 లూకా 7:39-40. ఏమిటీ! అంజూరపు చెట్టుకు ఆకులున్నవో, కాయలున్నవో ఆయనకు తెలియదా? సముద్ర గర్భంలో చేప కడుపులో ఉన్న షెకెలును ఎలా చూడగలిగాడో నీకు తెలుసా? (మత్తయి 17:24-27) ఆయన కళ్ళ గురించి నీకేమి తెలుసు? ఆ కంటి పవర్ గురించి నీకేమి తెలుసు?

పోనీ నీవు అనుకున్నట్టు యావెకి అన్నీ తెలుసంటున్నావుగదా!

ఇప్పుడు నా ప్రశ్నలకి నీ సమాధానం ఏమి చెపుతావో చెప్పు చూస్తాను.

ఆదామును పిలిచి - నీవు ఎక్కడ ఉన్నావనెను? ఆది 3:9

నీవు దిగంబరివని నీకు తెలిపినవాడెవడు? ఆది 3:11

నీవు తినకూడదని నేను నీకాజ్ఞాపించిన వృక్ష ఫలములు తింటివా? ఆది 3:11

ఇలా ఆదామును, హవ్వను, కయీనుని, ప్రశ్నిస్తున్నాడంటే ఆయనకి తెలియదనా? తెలుసు అని నీవు ఎలా చెప్పగలవు? తెలిస్తే ఎందుకు అలా ప్రశ్నిస్తున్నాడు? రోమా 9:20.

అన్నీ విడదీసి నీకు చూపించేసి, చెప్పేస్తేనే దేవుడవుతాడా? నీ రహస్యాలు అన్నీ అందరికీ విడమర్చి చెప్పేస్తున్నావా? నీకే అంత తెలివి వుంటే దేవుడికి ఎంత ఉండాలి? మరీ పిచ్చి పిచ్చి ప్రశ్నలు గుచ్చి గుచ్చి అడగడం బాగోలేదు.

**29. ఈ యేసును దేవుడు లేపెను అని ఉంది. (అ॥కార్య 2:4,32, 3:15, 4:10, 5:30) దేవుడు యేసును లేపితే యేసు దేవుడెలా అవుతాడు?**

జ. యషువ మెస్సీయను ఇంకో దేవుడు లేపాడు అంటే అసలు ఎక్కడ నుండి లేపాడు అన్నది

నా ప్రశ్న?

- v అ॥కార్య 2:24 ప్రకారం చంపబడిన తరువాత సమాధి నుండి లేపాడు అవునా? నీ ఖురాన్ ప్రకారం ఆయన సిలువకు ఎక్కలేదు, చంపబడలేదు గదా? (సురా 4:157)
- v అ॥కార్య 3:15 ప్రకారం కూడా చంపబడినవానినే మృతులలో నుండి లేపినట్లు బైబిలు చెప్తుంది. మరి నీ ఖురాన్ (సురా 4:157) అబద్ధం అని అంగీకరిస్తావా?
- v అ॥కార్య 5:30 ప్రకారం మ్రానున వ్రేలాడదీసి చంపారని బైబిలు చెప్తుంది, చంపలేదని నీ ఖురాన్ (సురా 4:157) చెప్తుంది.

"యషువ మెస్సీయ యే యావె" అయినప్పుడు ఆయనను ఇంకొకరు లేపడాన్కి అవకాశం లేదు. తనంతట తానే లేవాలి. దేవుడంటే ఆకాశానికి, భూమికి, పాతాళానికి ఒక్కడే ఉంటాడు. ఒక్కడే అయ్యి వుండాలి కూడా, అవునా? క్రైస్తవ అబద్ధ బోధకుల్లా పైన తండ్రి క్రింద కుమారుడు, మధ్యలో పావురము సెట్టింగు కుదరదు. ఇప్పుడు చూడు.

- v యోహాను 2:19 ఈ దేవాలయమును పడగొట్టుడి, మూడు దినములలో **దానిని లేపుదును** (లేపింది ఎవరు?)
- v మత్తయి 16:21 చంపబడి మూడవ దినమున **లేచుట** అగత్యమని (లేచింది ఎవరు?)
- v మత్తయి 17:23 వారాయనను చంపుదురు. మూడవ దినమున **ఆయన లేచునని** (లేచింది ఎవరు?)
- v మత్తయి 20:19 మూడవ దినమున ఆయన **మరలా లేచును**. (ఆయనే లేచాడా? మరొకరు లేపారా?)
- v మత్తయి 27:63 మూడు దినములైన తరువాత **నేను లేచెదనని** చెప్పినది మాకు జ్ఞాపకమున్నది (లేస్తానన్నాడా? లేపబడతానన్నాడా?)
- v మత్తయి 28:7 **ఆయన మృతులలో నుండి లేచియున్నాడని**
- v మత్తయి 28:6 తాను చెప్పినట్టే **ఆయన లేచియున్నాడు** (తనంతట తానే లేచాడా? మరొకరు లేపారా?)
- v ఈ క్రింది వాక్యాలు కూడా చదివితే మీ మైండ్ బ్లాక్ అయ్యిపోద్ది : మార్కు 8:1, 9:31, 10:34, లూకా 9:22 18:33, 24:7,46, 1 కొరింథీ 15:4, యోహాను 21:14, 1 కొరింథీ 15:20, ప్రకటన 1:8, 2:28.

**30. నిశ్చయముగా దేవుడు ఈ లోకమందు నివాసము చేయడు (1రాజులు 8:27)) యేసు ఈ లోకంలో నివాసం చేసాడు గనుక యేసు దేవుడు కాదు.**

జ. ప్రకటన 21:3, మత్తయి 28:20

**31. దేవుడికి వంశావళి ఉండదు. యేసుకి వంశావళి వుంది గనుక యేసు దేవుడు కాదు (మత్తయి**

**1:1-16, లూకా 3:23-31)**

జ. యషువ మెస్సీయకు కూడా వంశావళి లేదు హెబ్రీ 7:3, 1తిమోతి 1:3,4, తీతు 3:9

**32. అల్లాయే దేవుడు యోహోవాయే అల్లా :**

జ. దేవుళ్ళలో యావె దేవుడు, దేవుళ్ళలో యావెయే దేవుడు యెహోషువ 22:22. మీ అల్లా దేవుళ్ళలో ఒక దేవుడైతే అయ్యి వుండోచ్చేమో గాని మేము పూజించి, ఆరాధించే యావె మాత్రం కాదు. యెషయా 14:12-19, యెహెజ్కేలు 28:1-26, 2థెస్స 2:1-12 ప్రకారం సాతాను కూడా దేవుడే; వాడు, వాడి సిద్ధాంతాలు మాకు తెలుసు గనుక మేము వాడ్ని వెంబడించము.

**33. యేసు కేవలం ఇశ్రాయేలీయుల కొరకే పంపబడ్డాడు (మత్తయి 15:24) లోక రక్షకుడు కాడు.**

జ. యషువ మెస్సీయ ఆమె విశ్వాసాన్ని పరీక్షిస్తూ చెప్పిన మాట అది. ఆయన లోక పాపమును మోసికొనుపోవు యెలోహీమ్ గొఱ్ఱెపిల్ల (యోహాను 1:29) లోక రక్షకుడు (యోహాను 4:42) దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను (యోహాను 3:16) లోకం అంటే ఇశ్రాయేలీయులు ఒక్కరేనా? యషువ మెస్సీయ అందరికీ ప్రభువు. అందరి రక్షకుడు. యషువ మెస్సీయనందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ ఇంటి వారును రక్షణ పొందుదురు. యషువ లోకానికే నిదర్శనమని మీ ఖురాన్‌లో కూడా ఉంది కదా! చదవలేదా (సురా 19:21 43:59)

**34. యేసే దేవుడైతే మేము అనేమాట (యోహాను 14:23) ఎందుకు ఉపయోగించాడు?**

జ. మీ ఖురాన్‌లో "మేము" అనే మాట చాలాసార్లు కనిపిస్తాది. అది గౌరవార్ధంగా ఉపయోగించే పదమే గాని ఇద్దరు లేక ముగ్గురు అని కాదు. అదేవిధంగా ఇది కూడా :

**35. దేవుడు భూమి మీదికి రాడు, మనుష్యులో నివాసం చేయడు (1రాజులు 8:27)**

జ. ఇదిగో యావె తన స్థలము విడిచి బయలుదేరుచున్నాడు, ఆయన భూమియొక్క ఉన్నత స్థలముల మీద నడవబోవుచున్నాడు మీకా 1:3.

**36. దేవుడు కునకడు, నిద్రపోడు, ఏడ్వడు, మలమూత్ర విసర్జనలు చేసేవాడు దేవుడెలా అవుతాడు?**

జ. అదే చెప్తున్నా, దేవుడు ఆత్మరూపిగా ఉన్నప్పుడు ఇవేమీ చేయడు, చేయడాన్కి వీలు లేదు. కాని శరీరం ధరించాక తప్పదు.

- ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు, నిద్రపోడు కీర్తనలు 121:4, ఇదే విషయం బైబిలు నుండి కాపీ చేసి మీ ఖురాన్‌లో కూడా మీరు వ్రాసుకున్నారు గదా! చదవలేదా? (సురా 2:255)

**37. ద్వితీ 18:18లోని ప్రవక్త ఎవరో మీకు తెలుసా?**

జ. అ॥కార్య 3:226 చదవండి, మీకే తెలుస్తుంది.

**38. గ్రీకు ఆర్థోడాక్స్‌లో 88 పుస్తకాలు, ఆర్మేనియన్‌లో 81, కేథలిక్‌లో 73, ప్రొటెస్టంట్‌లో 66 పుస్తకాలు ఉన్నాయి. ఇందులో ఏ బైబిలు దైవ ప్రేరేపితం?**

జ. డిటైల్డు - నాన్‌డిటైల్డు బైబిల్స్ అవి. రక్షణ కొరకు 66 పుస్తకాల బైబిల్ సరిపోతాది గనుక మెజారిటీ అంతా అదే బైబిలును ఉపయోగిస్తారు. చరిత్ర కోసం, ఇంకేమైనా విషయాలు అవసరం అనుకుంటే వాటిని బైబిలు కాలేజీ లైబ్రరీల్లో చదువుతారు.

**39. యేసు సిలువపై చనిపోలేదు, దానికి మీ బైబిలే సాక్ష్యం**

జ. "నేను పుట్టినరోజు, నేను చనిపోయేరోజు, నేను సజీవినై తిరిగి లేపబడేరోజు నాకు ప్రశాంతి కలుగుతుంది" (సురా 19:) అని మీ ఖురాన్‌లోనే వుంది గదా! దాన్ని మీరు దాచేసి (సురా 4:157,158). చూపిస్తూ మిమ్మును మీరు మోసం చేసుకుంటూ అమాయక క్రైస్తవులను మోసం చేస్తున్నారు. మోసకరమైన ఆత్మ ఎవరిదో తెలుసా? సాతాను/ షైతానుది.

(సురా 4:159 ఏమిటో?)

**40. యేసు మత్తయి 12:39,40లో చెప్పినట్లు 3 రాత్రుళ్ళు - 3 పగళ్ళు భూగర్భంలో లేడు గదా?**

జ. పుస్తకం కవర్‌పేజీ 2లో చార్టు వుంది. చూడండి.

**41. 1తిమోతి 3:16లో "ఆయన" అని వుంది. ఆయన అంటే యెహోవ యేసు కాదు.**

జ. అలాగా! అబ్బో! చాలా బాగుందే? ఒక్కసారి గ్రీమ్ టెక్ట్స్‌కి వెళ్ళ చూడు. Theos (థియోస్) అని వుంది. థియోస్ అంటే దేవుడు అని అర్థం. Theos కి బదులు Hosఅంటే సరిపోతుందా? Theos అనేది Noun, Hos అనేది Pronoun.

**42. మరణించేవాడు దేవుడేంటి?**

జ. ఏమైనా చేయగలిగినవాడే దేవుడు. అది అసాధ్యం, అది అసాధ్యం అనేవాడు గాని అనుకునే వాడు గాని దేవుడే కాదు. యిర్మియా 32:27, ఆది 18:14-17.

**43. యేసు దేవుని కుడిపార్శ్వమున ఉన్నాడు (అ॥కార్య 7:55) యేసు దేవుడేంటి?**

జ. కుడిపార్శ్వమున ఎడమపార్శ్వమున దేవుని దూతలుంటారు 1రాజులు 22:98, 2దిన 18:18, యెషయా 6:1-5, యషువ మెస్సీయ పాత్రలు ఎన్నో నీకు తెలియాలంటే ఒకసారి ప్రకటన గ్రంథం బాగా చదువు.

**44. రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు యెహోవ, యేసు కాదు (ద్వితీ 10:7, 1తిమోతి 6:15)**

జ. నీవు చాలా సూపర్‌గా చదువుతున్నావు బైబిలు. కాని బైబిలు నీకన్నా సూపర్ : గొఱ్ఱెపిల్ల (యషువ మెస్సీయ) ప్రభువులకు ప్రభువును రాజులకు రాజునై యున్నందునను... ప్రకటన

17:14, 19:16 కూడా చదువు.

**45. యేసు దేవుని దాసుడు / సేవకుడే గాని దేవుడు కాదు (అ॥కార్య 4:27)**

జ. అసలు నీ ప్రాబ్లం అది కాదు : అలాగని నీ ఖురాన్‌లో వుంది. (సురా 19:30), నీవు నీ మత గ్రంథమైన ఖురాన్ ద్వారా క్రైస్తవులను ఒప్పించలేక బైబిల్లోకి వచ్చి నాటకాలు ఆడుతున్నావు. యషువ మెస్సీయ వివాదాస్పద గురుతు లూకా 2:34. ఆయనతో వేళాకోళం ఆడకు, సర్వనాశనం అయ్యిపోతావు. He is God manifested in the flesh 1Tim 3:16

**46. బైబిల్లో రెండేసి వాక్యాలు ఉండి, ఒకదానికొకటి వ్యతిరేకంగా ఎందుకు కనిపిస్తాయి?**

జ. దేవుడు - సాతాను ఇద్దరున్నారు. జీవము- మరణము రెండు మార్గాలు ఉన్నాయి. పరలోకము- నరకము రెండు ఉన్నాయి. కాని పొలం మాత్రం ఒకటే వుంది. అదే పొలంలో దేవుడు తన పంట వేస్తున్నాడు. సాతాను కూడా అదే పొలంలో గురుగులు విత్తుతున్నాడు.

కీర్తనలు 91:11,12 వచనాలు చూపించి సాతాను యషువ మెస్సీయను శిఖరము మీది నుండి దుముకమని చెప్పింది. దానికి మెస్సీయ జవాబు ద్వితీ 6:16.

దేవుని సంబంధులు వాక్యాలు చూపిస్తారు. సాతాను సంబంధులు వాక్యాలు చూపిస్తారు. రెండు బైబిల్లోనే ఉంటాయి. మోషే చేసిన కొన్ని, శకునగాండ్రు చేసారు; అయినంత మాత్రాన శకునగాండ్రు మోషేతో సమానులు కాదు. సంబంధులు ఎత్తుకునే వాక్యాలు ఒకరకంగా ఉంటాయి. దేవుని సంబంధులు ఎత్తుకునే వాక్యాలు వేరే విధంగా ఉంటాయి. అందుకే అలా వ్రాయబడి వుంటాయి.

**47. యూదుల రాజ్యం వాళ్ళ యొద్ద నుండి తీసేసి (మత్తయి 21:33-46) ముస్లిములమైన మాకు ఇచ్చాడు (క్రైస్తవులకు కూడా యివ్వలేదు)**

జ. ముస్లిములైన మీకు యివ్వలేదు, మీరు యషువ మెస్సీయ చనిపోయాడని బోధించరు గదా! (సురా 4:57) అక్కడ ఉపమానంలో తన ప్రియకుమారుడిని **చంపారు.** గనుకనే వారి దగ్గర నుండి తీసివేసి మాకు ఇచ్చాడు. చంపకపోతే మాకు కూడా ఇచ్చి వుండేవాడు కాదు. అర్థం అయ్యిందనుకుంటాను. గనుక పగటికలలు కనకండి. ముందు సత్యాన్ని తెల్సుకోండి.

**48. హెబ్రీ 5:7 ప్రకారం యేసువారు చేసిన ప్రార్థన యెహోవ విని ఆయనను రక్షించలేదని చెప్పగలరా? యేసు చనిపోలేదని ఈ వాక్యం ఋజువు చేస్తుంది కదా?**

జ. మీ ఖురాన్ సురా 19:33లో "నేను పుట్టినరోజూ, నేను చనిపోయినరోజూ, నేను సజీవినై తిరిగి లేపబడే రోజూ నాపై శాంతి కలుగుతుంది" అని యషువ చెప్పాడు. ఈ మాట అబద్ధమా? పుట్టినవాడు తప్పక చనిపోవాలి గదా! చనిపోయి తిరిగి లేస్తానని చెప్పాడు గదా! చనిపోలేదని (సురా 4:157) చెపుతుంది, చనిపోయి తిరిగి లేస్తాడని (సురా 19:33) చెపుతుంది మీరే తరచుగా ఈ యషువను దేవుడు లేపెను, అ॥కార్య 2:32, 3:5 అని బైబిలు వాక్యాలు చూపిస్తూ ఉంటారు గదా!

వాక్యమే సత్యము యోహాను 17:17.

వాక్య సారాంశము సత్యము కీర్తనలు 119:160

సత్యము అనునది బహుదూరంగాను, లోతుగాను ఉంది ప్రసంగి 7:24. 193 వాక్యములు యషువ చనిపోయి, తిరిగి సమాధి నుండి లేచాడని చెపుతున్నాయి. మరి వాటి సంగతేమిటి? అందుకే అక్కడో ముక్క ఇక్కడో ముక్క వాక్యాలు పట్టుకోవడం కాదు. పూర్తి సారాంశాన్ని యిచ్చే వాక్యాలన్నీ పరిశీలించి పరిగణలోనికి తీసుకోవాలి. మీ ప్రశ్నకు సమాధానం లభించిందని ఆశిస్తున్నాను.

**49. యేసువారు డిశెంబర్ 25న పుడితే, ఆయన చావుకి 6 నెలలు గ్యాప్ ఉండాలి గదా! అప్పుడే గదా ఆయన 33 1/2 సంవత్సరాలు జీవించినట్లు? మరి గుడ్‌ఫ్రైడే 6 నెలల తర్వాత కాకుండా మార్చి – ఏప్రిల్ నెలల్లో ఎలా వస్తుంది?**

జ. యషువ మెస్సీయ డిశెంబర్ 25 పుట్టాడని నీకెవరు చెప్పారు? అది రోమన్ కథోలిక్ బోధ, ప్రొటెస్టంటు సంఘాలు గుడ్డిగా ఆచరిస్తున్నాయి. శుక్రవారం చనిపోయాడని బైబిల్లో ఎక్కడుంది? ఆయన చనిపోయింది పస్కా పండుగలో ఆయన పుట్టింది పర్ణశాలల పండుగలో; పస్కా పండుగకి – పర్ణశాలల పండుగకీ 6 నెలల గ్యాప్ కరెక్టుగా సరిపోతుంది. అది బైబిలు చెబుతున్న నగ్న సత్యం. కవర్ పేజీ 3లో చార్టు ఉంది. పరిశీలించు.

**50. దేవుడు ఈ లోకంలో మనుష్యులతో నివాసం చేయడని (1రాజులు 8:27) మీ బైబిల్లోనే వుంది? కాదనడానికి ఏముంది? ఈ లోకమందు నివాసము చేసిన యేసు దేవుడెలా అవుతాడు?**

జ. దేవుడు మనుష్యులతోనే నివాసము చేస్తాడని చెప్పబడిన వాక్యాలు ఇవి : నిర్గమ 25:8, 29:45,46, లేవీ 26:11–13, సంఖ్యా 5:3, 35:34, 1రాజులు 6:13, యెహెజ్కేల్ 37:27, 43:7, 48:35, 57:15, జెకర్యా 2:11, మత్తయి 18:20, 28:20, యోహాను 1:14, 14:23, ప్రకటన 21:3.

బాబు.. ఏవో ఎవరో చెప్పిన మాట పట్టుకొని యుద్ధానికి వెళ్ళకు, చిత్తు చిత్తుగా ఓడిపోతావు. అసలు నీవు బైబిలు ఒక్కసారైనా చదివావా? కంఠస్థం చేసి, కాపీ బోధ పట్టుకొని రాకు.

యషువ మెస్సీయ చనిపోలేదని 300 వాక్యాలు చూపిస్తానన్నాడు మీ ముస్లిమ్ సోదరుడు, నేను 193 వాక్యాలు తీసి, టైపు చెయ్యించి, పేపర్ ప్రింట్ చేసి ఇచ్చాను. నేటికీ అడ్రస్సు లేదు. 300 కాదు 30 రిఫరెన్సులు కూడా లేవు. ఉంటే చూపించండి. సొల్లు కబుర్లు ఆపేసి సరుకు ఏమైనా ఉంటే చూపించండి. మీరు ఏదో గొప్ప వక్త అని సంకలు గుద్దుకుంటున్న షఫీగారి క్యాసెట్టులోనే దొరకలేదు రిఫరెన్సులు, ఇక మీ దగ్గర ఉన్నాయంటే నమ్మశక్యమా? ఉంటే చూపించండి.

**51. స్త్రీకి పుట్టినవాడు (యోబు 15:14) శుద్ధుడు, నిర్ధోషుడు అవ్వగలడా? యేసువారు స్త్రీకి పుట్టి దేవుడెలా అవ్వగలడు?**

జ. ఆయన పుట్టింది స్త్రీకి కాదు, కన్యకకు – యెషయా 7:14 మత్తయి 1:22. అయినా స్త్రీకి పుట్టినవాడు కొద్ది దినములు గలవాడై వికసించి వాడిపోతాడు, గోతిలోకి పోయి తిరిగి లేపేవరకూ లేవడు యోబు 14:1,2. కాని యషువ మెస్సీయ నిన్న నేడు నిరంతరము ఒకే రీతిగా ఉన్నాడు హెబ్రీ 13:8, ఆయన బ్రతికే వున్నాడు అ॥కార్య 25:19. ఇంతకీ స్త్రీకి పుట్టిన మీ ప్రవక్త ఎక్కడున్నాడు? కన్యకకు పుట్టిన మా దేవుడు ఎక్కడున్నాడు? మీరు మమ్మల్ని విమర్శించడం తప్పు కాదా? అసలు మమ్మల్ని విమర్శించే అధికారం మీకు వుందా? గొప్ప విషయం ఏమిటంటే మీ మతగ్రంథాన్ని మేము సాతాను గ్రంథంగా భావిస్తాము. అది సహితం కొన్ని కొన్ని చోట్ల మా యషువ మెస్సీయను గూర్చి గొప్పగా చెప్పడం శత్రువు ప్రశంసిస్తే ఎలా వుంటుందో అలా వుంటుంది. దయ్యాలే ఆయన గూర్చి మంచి సాక్ష్యం ఇచ్చాయి. శత్రువులు సహితం ఆయన గూర్చి మంచి సాక్ష్యం ఇచ్చారు. అలాగే మీ ఖురాన్ కూడా చాలా మంచిగా చెప్పింది ఒకసారి సురా 19:19 చదువు.

**52. క్రైస్తవ దేశాలు, క్రైస్తవ పాస్టర్లు వ్యభిచారాలు చేస్తూ ఉంటారు. ఇస్లాంలో వ్యభిచారానికి తావులేదు.**

జ. నిజమే మీ ప్రవక్తగార్కి మీ దేవుడిచ్చిన ప్రత్యేక రాయితీ ఒకసారి చదువుదామా? సురా 33:50–52. 1) బానిసస్త్రీలు 2) పినతండ్రి కుమార్తెలు 3) పెద తండ్రి కుమార్తెలు 4) మేనత్తల పుత్రికలు 5) మేనమామ కూతుళ్ళు 6) పిన్నమ్మ కూతుళ్ళు 7) పెద్దమ్మ కూతుళ్ళను ధర్మ సమ్మతం చేసాడు. 8) విశ్వసించిన ఏ స్త్రీయైనా దైవ ప్రవక్తకు సమర్పించుకుంటే ఆమెను కూడా పెండ్లాడి సంసారం చెయ్యొచ్చు. కేవలం ఇది మీ ప్రవక్తగారికే ప్రత్యేక రాయితీ. ప్రవక్త స్వాధీనంలోకి వచ్చిన యే స్త్రీయైనా పరవాలేదు. అందచందాలు నచ్చాయని అందరినీ కోరుకుంటే కుదరదన్నాడు. ఇక విశ్వాసులైన మీరు నలుగురిచి చేసుకోవచ్చుని గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసాడు మీ దేవుడు (సురా 4:3) వారితో పాటు బానిస స్త్రీలను కూడా వాడుకోవచ్చు (సురా 33:50). ఇలాంటి బంపర్ ఆఫర్ క్రైస్తవ్యంలో లేదు. అందుకే క్రైస్తవ దేశాలు క్రైస్తవ బోధకులు వ్యభిచారులుగా మారిపోతున్నారు. కాని వ్యభిచారం అంటే ఏమిటో మా ధర్మం ఏమి చెపుతుందో చదువుతారా? లూకా 16:8, మత్తయి 5:27,28 మత్తయి 19:9, 1కొరింథీ, 7:1–4.

ఒక మాజీ పాస్టర్ సాతానుతో రాజీపడి ఇస్లామ్ స్వీకరించాడు. పాస్టర్‌గా వున్న రోజుల్లో అన్ని రోజులు భార్యని బాగానే చూసుకుంటూ, భార్యతోనే జీవించాడు. కాని ఇస్లాం స్వీకరించాక అయ్యగారు సురా 4:3 ప్రకారం నలుగురిని చేసుకోవచ్చునుకొని ఇంకొకామెను పెండ్లి చేసుకున్నాడు. అప్పుడు ఈ మాజీ పాస్టరమ్మగారి దగ్గర 15 రోజులే ఉంటున్నాడు. ఆయనగారు సతీసమేతంగా వచ్చినన్ను ఇస్లామ్ స్వీకరించమని అడిగాడు. నీవు ఇస్లామ్ స్వీకరించి 15 రోజులు భార్యకి చాలా హాని చేస్తున్నావు. ముగ్గుర్ని చేసుకుంటే ఈమె దగ్గర 10 రోజులే ఉంటావు. నలుగురిని చేసుకుంటే వారం రోజులే ఉంటావు. ఇక బానిస స్త్రీలుకి కూడా నీవు

అలవాటు పడ్డావంటే ఈ భార్యల సంగతి ఏమిటి అని అడిగాను? ఇస్లామ్ భార్యభర్తలను విడదీస్తుంది. భార్యలను పడకగదిలో కొట్టమని కూడా చెబుతుంది (సురా 4:34 ). బైబిలు ప్రకారం భార్య భర్తలను విడదీసేది దయ్యం / నీ భాషలో షైతాన్. అలాంటి షైతానుని స్వీకరించమంటారెందుకు అని అడిగితే సైలంట్‌గా వెళ్ళిపోయాడు. వీళ్లు వ్యభిచారం గురించి మనతో మాట్లాడటమా! ఎంత సిగ్గు ఎంత సిగ్గు.

**53. యోహాను సువార్త 1:22,25లోని ఆ ప్రవక్త ఎవరు?**

జ. జన సమూహములలో కొందరు ఈ మాటలు విని – నిజముగా ఈయన ఆ ప్రవక్తే అనిరి (యోహాను 7:40–42) ద్వితీ 18:18 చెప్పబడిన అలాంటి ప్రవక్త యషువ మెస్సీయ మాత్రమేనని ప్రజలు గ్రహించారు, అపోస్తలులైన పేతురు సహితం గ్రహించాడు అ॥కార్య 3:22–24. కాని నేటికీ ముస్లిమ్ సోదరులు గ్రహించలేకపోవడం చాలా విచారకరం. పాప భ్రమంలో వుండి మహమ్మద్ అనుకుంటున్నారు.

**54. యేసు ముస్లిమ్. ముస్లిమ్స్‌లో తల నేలకు ఆనించి ప్రార్థన చేసేవాడు**

జ. యషువ యూదుడు (యోహాను 4:9) యూదుల రాజు (మత్తయి 2:2) బోధించడాన్కి సమాజ మందిరాల్లోకి వెళ్ళేవాడు. ఆయనకు అసలు మసీదు సంగతే తెలియదు. ఆయన చదివిన గ్రంథం హెబ్రీలో వ్రాయబడింది, అరబ్బిక్‌లో కాదు. ఆయన పర్యటన అంతా ఇశ్రాయేలు దేశంలోనే గాని మక్కా–మదీనాలో కాదు. ఆయన బాప్తిస్మం పొందాడు. ఏ ముస్లిమ్ అయినా యషువలా బాప్తీస్మం పొందుతాడా? లేక పొందాడా? యషువ సబ్బాతు (శనివారం ఆరాధన)లో బోధించుట వాడుక. ప్రార్థన నేర్పాడు గాని నమాజ్ నేర్పలేదు. పస్కా, పెంతెకోస్తు, పర్ణశాలల పండుగలు చేసాడు గాని ముస్లిమ్ పండుగలు ఆయనకు అసలు తెలియనే తెలియవు. గనుక యషువ ముస్లిమ్ కాదు, యూదుడు, దేవుడు.

**55. బైబిల్లో యావె అనే పేరు మోషే కాలం వరకూ ఎవరికీ తెలియదు (నిర్గమ 6:3) నీవు "యావె" అని ఎలా చెపుతున్నావు?**

జ. నిర్గమ 6:3 తర్జుమా తప్పు

ఆది 3:1 యెలోహీమైన యావె

ఆది 4:1 యావె దయవలన

ఆది 4:26 యావె నామమున ప్రార్థన చేయుట ఆరంభమైనది

పేరు వారికి తెలియకుండానే ఎలా పలికారు? ఎలా ప్రార్థన చేసారు? నిర్గమ 6:3. కరెక్టు తర్జుమాలో ఏముందో తెలుసా? తెలుసుకోవాలని వుందా? అయితే నాకు 9849850388కి ఫోన్ చెయ్యి, చెపుతా.

**56. అబ్రహాము యూదుడు కాదు, క్రైస్తవుడు కాదు, ఆయనతో మీకేమిటి సంబంధం?**

జ. అలాగని మీ ఖురాన్ (సురా 3:67) చెపుతుంది. కాని ఖురాన్ కన్న ఎంతో ముందు ఉన్న

మా బైబిల్ ఎమి చెప్తుందో తెలుసా? ఆయన హెబ్రీయుడని చెప్తుంది (ఆది 13:14) హెబ్రీయులందరూ యూదులే-ఇశ్రాయేలీయులే. ఆఖరికి ఇష్మాయేల్ కూడా హెబ్రీయుడే, అరబ్బీయుడు కాడు.

**57. అన్యజనులకు వెలుగు ఎవరో మీకు తెలుసా?**

జ. మత్తయి 12:17-21, అ॥కార్య 13:46-48 చదవండి. మీకే తెలుస్తుంది. మీరు అనుక్ను మీ ప్రవక్త కాదు.

**58. యెషయా 29:2లోని వ్యక్తి ఎవరో తెలుసా?**

జ. అది అబద్ధ ప్రవక్తలను గూర్చి వ్రాసినది 29:10 నుండి చదవండి. అది మీ ప్రవక్త అంటే ఆయన అబద్ధ ప్రవక్త అని ఒప్పుకోవలసి వుంటుంది. గనుక బైబిలు వాక్యాలు చాలా జాగ్రత్తగా వాడటం నేర్చుకోండి.

**59. యేసు అనేది కూడా ఆయన పేరు కాదు ఈసా ఆయన పేరు**

జ. కన్య మరియ ఇశ్రాయేలు దేశస్థురాలు. హెబ్రీ మాట్లాడు కన్య. ఆమె యొద్దకు గాబ్రియేల్ దూత వచ్చి చెప్పిన పేరు యషువ లూకా 1:30, యషువ అంటే యావె రక్షకుడు అని. యావయే పుట్టాడని లూకా 2:11లో చెప్పాడు. యెలోహీమ్ కుమారుడు అని కూడా లూకా 1:32,35లో చెప్పాడు. **"య"** అనునది యావె యొక్క సంక్షిప్త నామము కీర్తనలు 68:4. యషువ అంటే యావె రక్షకుడు. ఈసా ఎక్కడ నుండి వచ్చింది, ఈసోస్ ఎక్కడ నుండి వచ్చింది, జీసస్ ఎక్కడ నుండి వచ్చింది, యేసు ఎక్కడ నుండి వచ్చింది. ఈ పేర్లు గాబ్రియేల్ దూత కన్య మరియకు చెప్పాడా? ఇవి మానవులు తర్జుమా రూపంలో పెట్టిన సంకర నామములు (అ॥కార్య 4:12) **"యషువ"** నామములో తప్ప మరి ఏ నామములోను రక్షణ లేదు. ఎందుకంటే రక్షకుడుగా వచ్చింది దేవుడే గనుక : గాబ్రియేల్ దూత మరియతో మాట్లాడింది హెబ్రీ భాషలో, అరబ్బీలో కాదు. గనుక ఈసా అనే మీరు ఉచ్ఛరించే పేరు కూడా తప్పే. ఇక యేసు అనేది 1818 నుండి తెలుగు బైబిల్లో కనిపిస్తుంది.

**60. పుట్టినవాడు దేవుడు ఏమిటి? పుట్టించినవాడే దేవుడు**

జ. అ॥కార్య 13:23 వచనం తీసి యషువను యావె పుట్టించాడని చెపుతారు. కాని యావె యే పుట్టాడని బైబిలు చెపుతుంది.

లూకా 2:11 మనం చదివితే... దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీకొరకు పుట్టియున్నాడు, ఈయన **"ప్రభువైన క్రీస్తు".** ఇదే వచనం హెబ్రీ బైబిల్లో **"యావె మెస్సీయ"** అని వుంది. ప్రభువు అంటేనే యావె. బైబిల్లో కొన్నిచోట్ల ఒకే వచనం రెండు అర్థాలు వచ్చేటట్లుగా కన్పిస్తాది. దానిని జాగ్రత్తగా పరిశీలించి చూస్తేనే గాని అది ఏమిటో అర్థం కాదు. ఏది ఏమైనా, ఏదైనా చేయగలిగేవాడే దేవుడు. దేవునికి అసాధ్యమైనది ఏమీ ఉండదు.

**61. యేసు మనుష్యుడే, నరుడే (1తిమోతి 2:5) నరుడు దేవుడు ఎన్నటికీ కాదు, కాలేదు**

జ. యషువ మెస్సీయను కించపరచడానికి సాతాను ఉపయోగించే వాక్యాలలలో 1తిమోతి 2: ముఖ్యమైనది. దీనిని మూలవాక్యంగా తీసుకొని దేవుడనే వాడు నరుడు కాదు అనడాన్కి సంఖ్యా 23:19లోని ఈ వాక్యం జోడించి మనిషి దేవుడు కాదు, కాజాలడు అంటూ వాదిస్తారు.

సాతాను బోధకులు :

దేవుడైన యావె నరుని స్వరూపంలోనే ఉన్నాడు ఆది 1:26,27

యాకోబుతో పెనుగులాడింది దేవుడైన నరుడే ఆది 32:24

అబ్రహాముకి మెల్కెసెదెకు రూపంలో కనిపించిది దేవుడే ఆది

మమ్రే దగ్గర అబ్రహాముకి యావె కనిపించింది మనిషిగానే ఆది 18:1 (ఇక్కడ ముగ్గురు మనుష్యులలో ఒకరు యావె, ఇద్దరు యావె దూతలు)

పిలాతు ఇదిగో ఈ మనుష్యుడు అని అంటున్నాడు యోహాను 19:5 ఈ **"మనుష్యుడు"** పెద్ద అక్షరాల్లో వుంది చూడండి. గుడ్డి బోధకులు బైబిలులోని లోతైన విషయాలు తెలియక పిచ్చిపిచ్చిగా వాగుతూ ఉంటారు.

**62. యషువ మెస్సీయ దేవుడు కాదని సౌలు బోధించాడా?**

జ. 1కొరింథీ 12:3లో ఏమని చెప్పాడు? అపోస్తలుడైన సౌలు యొక్క మాటలు గొప్ప గొప్ప వాళ్ళకే అర్థం కాలేదు. ఈ పిచ్చిమాలోకాలకు ఏమి అర్థం అవుతాయి? ఒకసారి 2పేతురు 3:15-16 చదివితే సౌలుగారు వ్రాసినవి

1) గ్రహించుటకు కష్టమైనవి

2) విద్యావిహీనులు, అస్తికులైనవారు వాటిని అపార్థం చేస్తూ

**63. నేను దేవుడ్ని అని యషువ మెస్సీయ చెప్పలేదా? చెప్పుకోలేదా?**

జ. లూకా 8:39 ఇక్కడ ఏమని చెప్పాడు? లేకా 8:16-39 వరకూ చదవండి. అక్కడ దయ్యములు వదలిపోయిన మనుష్యునితో యషువ ఏమని చెప్పాడో చూడండి.

39వ వచనం అయితే ఆయన - నీవు నీ యింటికి తిరిగి వెళ్ళి, దేవుడు నీకెట్టి కార్యములు చేసెనో తెలియజేయుమని వానితో చెప్పి వారిని పంపివేసెను.

ఎవరు చేసారని చెప్పాడు? చేసింది ఎవరు? యోహాను 10:33లో యషువ యూదులకు ఏమని చెప్పాడు? **"దేవుడనని"** చెప్పాడు. యోహాను 11:22లో మార్తతో ఏమని చెప్పాడు?

| **సత్య సువార్త** | **నకిలీ సువార్త** |
|---|---|
| **బైబిల్** AD 30-100 | **ఖురాన్** AD 610.... |
| పరిశుద్ధాత్మ వలన తప్ప ఎవడును యషువ యావెఅని చెప్పలేడనియు మీకు తెలియ జేయుచున్నాను. 1కొరింథీ12:3 | "అల్లాహ్ (అంటే) మర్యమ్ కుమారుడగు మసీహ్‌యే" అని చెప్పినవారు నిస్సందేహంగా అవిశ్వాసానికి పాల్పడినట్లే. సురా 5:72 |

# యషువ మెస్సీయ జన్మదిన పట్టిక

## యషువ మెస్సీయ జననమును తెలుపు పట్టీ, ఇంగ్లీషు నెలలు, తెలుగు నెలలుకి సరిపోవు హెబ్రూ నెలలు (బైబిలు నెలలు)

| మార్చి - ఏప్రిల్ | ఏప్రిల్ - మే | మే- జూన్ | జూన్ - జూలై | జూలై - ఆగష్టు | ఆగష్టు -సెప్టెంబర్ | సెప్టెంబర్ - అక్టోబర్ | అక్టోబర్ - నవంబర్ | నవంబర్ -డిశంబర్ | డిశంబర్ - జనవరి | జనవరి - ఫిబ్రవరి | ఫిబ్రవరి - మార్చి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| చైత్రము | వైశాఖము | జ్యేష్ఠము | అషాడము | శ్రావణము | భాద్రపదము | ఆశ్వయుజము | కార్తీకము | మార్గ-శిరము | పుష్యము | మాఘము | ఫాల్గుణము |
| 1వ నెల 30<br>1దిన॥ 27:2 | 2వ నెల 29<br>1దిన॥ 27:4 | 3వ నెల 30<br>1దిన॥ 27:5 | 4వ నెల 29<br>1దిన॥ 27:7 | 5వ నెల 30<br>1దిన॥ 27:8 | 6వ నెల 29<br>1దిన॥ 27:9 | 7వ నెల 30<br>1దిన॥ 27:10 | 8వ నెల 29<br>1దిన॥ 27:11 | 9వ నెల 30<br>1దిన॥ 27:12 | 10వ నెల 29<br>1దిన॥ 27:13 | 11వ నెల 30<br>1దిన॥ 27:14 | 12వ నెల 29<br>1దిన॥ 27:15 |
| నీసాన్<br>ఎస్తేరు 3:7 | జీవ్<br>1 రాజులు 6:1 | సీవాన్<br>ఎస్తేరు 8:9 | తమ్మూజ్<br>జెకర్యా 8:19 | అవ్<br>ఎజ్రా 7:9 | ఏలూల్<br>నెహెమ్యా 6:15 | ఏతనీమ్<br>1 రాజులు 8:2 | బూల్<br>1 రాజులు 6:38 | కిస్లేవ్<br>నెహెమ్యా 1:1 | టెబేత్<br>ఎస్తేరు 1:6 | శెబాట్<br>జెకర్యా 1:7 | అదార్<br>ఎస్తేరు 3:7 |

## రాజైన దావీదు ద్వారా సంవత్సరమునకు 24 తరగతులుగా విభజించబడిన యాజకులు వారి పక్షకాలములు 1 దినవృత్తాంతములు 24:7-18

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| యెహోయారీబు | యెదాయా | హారీము | శెయొరీము | మల్కీయ | మియామి | హక్కోజు | **అబీయా** | యేషువ | షెకన్యా | ఎల్యాషీబు | యాకీము | హుప్పా | యెషెబాబు | బిల్గా | ఇమ్మేరు | హెజీరు | హప్పిస్సేను | పెతహయాహు | యెహెజ్కేలు | యాకీను | గామూత | దెలయ్యా | మయజ్యా |
| 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 |

| 1-2 | 3-4 | 5-6 | 7-8 | 9-10 | 11-12 | 13-14 | 15-16 | 17-18 | 19-20 | 21-22 | 23-24 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఎలీసబెతుకు తొమ్మిదవ నెల | ఎలీసబెతుకు పదియవ నెల | | లూకా 1:5 లూకా 1:8 | ఎలీసబెత్‌కు మొదటి నెల | ఎలీసబెత్‌కు రెండవ నెల | ఎలీసబెత్‌కు మూడవ నెల | ఎలీసబెత్‌కు నాల్గవ నెల | ఎలీసబెత్‌కు ఐదవ నెల | ఎలీసబెత్‌కు ఆరవ నెల | ఎలీసబెత్‌కు ఏడవ నెల | ఎలీసబెత్‌కు ఎనిమిదవ నెల |
| కన్యమరియకు నాల్గవ నెల | కన్యమరియకు ఐదవ నెల | కన్యమరియకు ఆరవ నెల | కన్యమరియకు ఏడవ నెల | కన్యమరియకు ఎనిమిదవ నెల | కన్యమరియకు తొమ్మిదవ నెల | కన్యమరియకు పదియవ నెల | | | కన్యమరియకు మొదటి నెల | కన్యమరియకు రెండవ నెల | కన్యమరియకు మూడవ నెల |

Designed by Bro. ISAAC E. KUSUMA
MALKIPURAM - 533 253

ఎలీసబెత్ అవ్ అనే ఐదవ నెలలో గర్భం ధరించి జీవ్ అనే రెండవ నెల 14వ తేదీకి 280 రోజులు పూర్తి చేసుకుని బాప్తిస్మమిచ్చె యోహానుకు జన్మనిచ్చినది.
కన్య మరియ టెబేత్ అనే పదవ నెలలో గర్భం ధరించి ఏతనీమ్ / టిష్రి అనే 15వ తేదీకి 280 రోజులు పూర్తి చేసుకుని లోక రక్షకుడైన యషువ మెస్సీయకు జన్మనిచ్చినది

**మిషలేని పాపములో (యోహాను 15:22) జీవించక , బుద్ధిపూర్వకంగా పాపము చేయక (హెబ్రీ 10:26) సత్యాన్వేషులై సత్యమును వెంబడించండి.**

# డాక్టరేట్స్ గ్రహీతకు శుభాకాంక్షలు...



యషువ మెస్సీయ నందు మా ప్రియ సహోదరులు, అత్యంత ఆప్తులైన

**డా॥ ఐజక్ ఇ. కుసుమ గారు**

**సాల్వేషన్ ఫర్ ఇండియా** మరియు

**ఆదోనై కార్నర్ స్టోన్ తియోలాజికల్ కాలేజి**

నుండి గౌరవ డాక్టరేట్స్ స్వీకరించిన శుభ సందర్భంగా

వారికివే మా హృదయపూర్వక శుభాభివందనములు...






www.aotle-india.org
isaacekusuma@gmail.com
98493 85038